జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికి అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 124 శనివారం 27 సెప్టెంబరు - 2025 పేజీలు : 8 వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## పర్యాటక రంగం డెవలప్‌మెంట్‌పై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్



హైదరాబాద్, సెప్టెంబరు 26 (సందేశం టైమ్స్) : పర్యాటక రంగం డెవలప్‌మెంట్ పై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా శిల్పారామంలో టూరిజం కాంక్లేవ్ (శనివారం) జరుగనుంది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. టూరిజం కాంక్లేవ్ ద్వారా పర్యాటక రంగానికి రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు, 50 వేల ఉద్యోగాలు రానున్నాయి. హుస్సేన్ సాగర్‌లో డబుల్ డెక్కర్ బోట్‌ను 'ముచుకుందా' పేరుతో సీఎం రేవంత్ రేపు ప్రారంభించనున్నారు. టూరిజం డెవలప్మెంట్ లో భాగంగా తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి హోటళ్లు, వెల్‌నెస్ సెంటర్లు, రిసార్టులు, ఫైవ్‌స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే, ఫిల్మ్ ఇన్ తెలంగాణ పోర్టల్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రారంభించనుంది. ఇకపై సినిమా షూటింగ్స్‌కు తెలంగాణ ప్రభుత్వం సింగిల్ విండో అనుమతులు ఇవ్వనుంది. మెడికల్ వాల్యూ టూరిజం పోర్టల్ ప్రారంభించనుంది. అలాగే ప్రపంచం నలుమూలాల నుంచి పేషెంట్లకు సౌకర్యం కల్పించనుంది. తెలంగాణలో హెలికాప్టర్ టూరిజం ప్రారంభించనుంది. సోమశిల – శ్రీశైలం రూట్‌లో తొలి సర్వీసులు కల్పించనుంది. వీటితోపాటు సీప్లేన్ టూరిజం కోసం ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. టూరిజం పోలీస్ ఫోర్స్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. టూరిజం పోలీస్ ఫోర్స్‌లో 15 మంది నుంచి 90 మందికి పెంచనుంది. ఇందుకోసం ఐఆర్‌సీటీసీ, ట్రావెల్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంది. అలాగే, డిజిటల్ టూరిజం కార్డును కూడా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది.

## అసెంబ్లీ స్పీకర్‌తో

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కీలక భేటీ.. ఎందుకంటే..



హైదరాబాద్, సెప్టెంబరు 26 (సందేశం టైమ్స్) : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో బీఆర్ఎస్ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు ఇవాళ (శుక్రవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా పాల్గొన్నారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులకు ఇప్పటికే కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్‌లు వివరణ ఇచ్చారు. అయితే, ఈ నెల 30వ తేదీ వరకూ కడియం శ్రీహరి గడువు కోరారు. ఈనెల 29 నుంచి స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యక్ష విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. అక్టోబర్ 6వ తేదీ నుంచి 23వ తేదీ వరకు విదేశీ పర్యటనకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెళ్లనున్నారు. విదేశీ పర్యటనకు ముందే ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంపై విచారణ చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## తెలంగాణ రాష్ట్ర

## నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

**డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు**

**రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అపాయింట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న శివధర్ రెడ్డి**

**అక్టోబర్ 1న బాధ్యతలు స్వీకరించనున్న శివధర్ రెడ్డి**



(సందేశం టైమ్స్): తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విధులు నిర్వహిస్తున్న శివధర్ రెడ్డిని డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన అక్టోబర్ 1వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామానికి చెందినవారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. 1994లో ఆయన ఐపీఎస్ సర్వీసులో చేరారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్పీగా పలు జిల్లాల్లో పనిచేశారు. 2014-16 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ఆయన హయాంలోనే జరిగినట్టు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన తిరిగి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు.

## నాపై విశ్వాసంతో అవకాశం కల్పించారు:

## జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత

**కేసీఆర్, కేటీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన మాగంటి సునీత**

**ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని ఆశించిన మాగంటి సునీత**

**త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్ విడుదల**



(సందేశం టైమ్స్): జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల బీఆర్ఎస్ అభ్యర్థిగా తనపై విశ్వాసం ఉంచి పార్టీ అవకాశం కల్పించినందుకు మాగంటి సునీత కృతజ్ఞతలు తెలిపారు. తనను అభ్యర్థిగా ప్రకటించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల మద్దతు, ఆశీర్వాదం తనకు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల మృతి చెందిన మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు బీఆర్ఎస్ టిక్కెట్ కేటాయించింది. కేసీఆర్ నిర్ణయం మేరకు పార్టీ అభ్యర్థి పేరును ప్రకటించింది. అనారోగ్య కారణాలతో గోపీనాథ్ జూన్ 8న కన్నుమూశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం త్వరలో విడుదల చేయనుంది.

## సొంతింటి ఆడబిడ్డను గోస పెడుతున్నారు..

## కేటీఆర్‌పై మంత్రి సీతక్క ఫైర్



హైదరాబాద్, సెప్టెంబరు 26 (సందేశం టైమ్స్) : మహిళలతో పెట్టుకున్న వారు ఎవరూ బాగుపడరని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఇవాళ (శుక్రవారం) గాంధీ భవన్ లో మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. సొంత ఇంటి ఆడబిడ్డను గోస పెడుతున్నారని.. మాజీ మంత్రి కేటీఆర్ కు ఇది తగునా..? అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం చేపడుతున్న మహిళా సంక్షేమ కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ భాగస్వామ్యం కానుందని ఉద్ఘాటించారు. మహిళా కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేస్తామని చెప్పుకొచ్చారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమే కాదని.. వారిని బస్సుల ఓనర్లను చేశామని ఉద్ఘాటించారు. అభయహస్తం నిధులను బీఆర్ఎస్ ప్రభుత్వం కాజేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు.

రవీంద్ర భారతిలో బతుకమ్మ సంబరాలు..

మరోవైపు... రవీంద్ర భారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరయ్యారు. మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం రవీంద్రభారతిలో పువ్వుల బతుకమ్మపాటను ఆవిష్కరించారు. తెలంగాణ పర్యాటక సాంస్కృతిక శాఖ సౌజన్యంతో పువ్వుల బతుకమ్మ పాటను సంస్థ నిర్వాహకులు రూపొందించారు. సింగర్స్ గడ్డం సంతోష్, శ్రీనిధి పువ్వుల బతుకమ్మ పాటను ఆలపించగా.. నయని పావని నటించింది. ఈ సందర్భంగా సింగర్స్, నాయని పావనీని మంత్రి సీతక్క, కాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరా శోభన్ సన్మానించారు.

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో జారీ

**బీసీ రిజర్వేషన్లపై డెడికేటెడ్ కమిటీ సిఫార్సు**

**42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9 విడుదల**

**సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు**

(సందేశం టైమ్స్): తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ శుక్రవారం సాయంత్రం జీవోను విడుదల చేసింది. డెడికేటెడ్ కమిటీ సిఫార్సుల మేరకు బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నెంబర్ 9ని విడుదల చేసింది.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని ఇటీవల మంత్రి మండలి నిర్ణయించింది. ఇదిలా ఉండగా, సెప్టెంబర్ 30 లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు గడువు విధించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా బీసీ రిజర్వేషన్ల కోసం జీవో జారీ చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

## పార్టీని నాశనం చేసేందుకు బీర్ల ఐలయ్య కుట్ర



హైదరాబాద్, సెప్టెంబర్ 26(సందేశం టైమ్స్) : తెలంగాణలోని అధికార కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరో సారి రచ్చకెక్కాయి. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యపై తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఎమ్మెల్యే మందుల సామేల్ విలేకర్లతో మాట్లాడుతూ.. బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీని నాశనం చేసేందుకు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో కొందరు బీఆర్ఎస్ పార్టీతో పొత్తు పెట్టుకుంటున్నారని బీర్ల ఐలయ్యను పరోక్షంగా విమర్శించారు. మీ బంధుత్వం కోసం కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టకండంటూ బీర్ల ఐలయ్యకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. మదర్ డెయిరీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలిస్తే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడితే మాత్రం.. నాయకులు, కార్యకర్తలు తగిన విధంగా బుద్ధి చెబుతారంటూ బీర్ల ఐలయ్యను మందుల సామేల్ తీవ్రంగా హెచ్చరించారు.

# సూర్యాపేటలో కలెక్టర్ ఆదేశాలు
# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతం చేయాలి




సందేశం టైమ్స్, సూర్యాపేట, 26 సెప్టెంబర్ 2025:జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి గృహనిర్మాణ శాఖ ఇంజినీర్లతో ఆయన వెబ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

కలెక్టర్ మాట్లాడుతూ, సర్వే యాప్‌లో ఇందిరమ్మ ఇండ్ల వివరాల నమోదు కోసం ఈ నెల 30వ తేదీ చివరి గడువుగా నిర్ణయించబడిందని, అందువల్ల పనిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మార్క్ అవుట్ ప్రక్రియను వారంలో ముగించి, నిర్మాణంలో ఉన్న ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. పూర్తయిన ఇండ్ల వివరాలు పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే హౌజింగ్ పీడీకి పంపాలని ఇంజినీర్లకు సూచించారు. ఇసుక, గ్రావెల్ వంటి సామగ్రి లోపం రాకుండా చూడాలని, అలాగే అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో హౌజింగ్ డి.ఇ. సిద్ధార్థ్, ఇన్స్పెక్టర్ అబ్దుల్ల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



సందేశం టైం : నారాయణఖేడ్ ప్రతినిధి సెప్టెంబర్ 26:ంగారెడ్డి జిల్లాబీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా కమిటీ ఘనంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలు జరుపుకున్నారు. వైయస్సార్ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం బతుకమ్మ వేడుకలను ఘనంగా జరిపినారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు ప్రభు గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి బతుకమ్మ పండుగ ప్రత్యేకత నిలిచిందని పేర్కొన్నారు రంగురంగు పూలతో భగవత్ స్వరూపంగా బతుకమ్మ ను కొలవడం మన తెలంగాణ ప్రజలకి ప్రత్యేకత అని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్. కార్యనిర్వాక అధ్యక్షురాలు నాగరాణి యాదవ్ శోభ గౌడ్ కార్మిక విభాగ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్. మరియు శివరాజ్ మహిళా కమిటీ అధ్యక్షురాలు మంజుల గౌడ్ ప్రధాన కార్యదర్శి వీరమని. మరియు ఉపాధ్యక్షురాలు వడ్ల లత నిర్మల. మీనా సరిత. లక్ష్మి. సరిత. తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిటీసి, ఎంపిటీసి ఎన్నికలు చట్టబద్ధంగా పారదర్శకంగా నిర్వహించాలి : కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్






సూర్యాపేట, సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్):త్వరలో జరగబోయే జడ్పిటీసి, ఎంపిటీసి ఎన్నికలు బాధ్యతాయుతంగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా అధికారుల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆర్వోలు, ఏఆర్వోలకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు కీలకమని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఎన్నికలు జరగాలని చెప్పారు. ఎన్నికల ప్రక్రియలో రిటర్నింగ్ ఆఫీసర్లు (ఆర్వోలు) ప్రధాన బాధ్యత వహిస్తారని, ఎలక్షన్ కమిషన్ రూల్స్ ప్రకారం ఒక్కొక్కరు నడుచుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రారంభం నుండి బ్యాలెట్ బాక్స్ అప్పగించే వరకు ఆర్వో బుక్ సక్రమంగా మైంటైన్ చేయాలని, సూచనలను సమయానికి అమలు చేయాలని అన్నారు. అసిస్టెంట్ ఆర్వోలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల అధికారులు, ఆర్వోలు, ఏఆర్వోలు కలిసికట్టుగా సమిష్టి కృషితో పనిచేస్తే జిల్లాకు మంచి పేరు వస్తుందని పవార్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కే.సీతారామారావు, జడ్పీ సీఈవో వి.వి. అప్పారావు, డిపిఓ యాదగిరి, ఆర్వోలు, ఏఆర్వోలు తదితరులు హాజరయ్యారు.

# తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ..

## బహుజనుల కోసం బంధుకులు పట్టి..సమానత్వం కోసం పోరాడిన వీరనారి..
## ఆ మహనీయుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం : నీలం మధు ముదిరాజ్..





సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (సెప్టెంబర్ 26) చిట్కుల్ లో ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు.. పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్, మాజీ %జుఖుఎం% చైర్మన్ నారాయణ రెడ్డి, మహేష్, సత్తయ్య, నర్సింలు, అర్జున్, గోపాల్, కిషోర్, చంద్రశేఖర్, రజక సోదరులు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

-: బహుజనుల కోసం బందుకులు పట్టిన వీరనారి ఐలమ్మ
-: సమానత్వం కోసం పోరాడిన వీరనారి ఐలమ్మ
-: ఆ మహనీయుల స్ఫూర్తి నేటికీ ఆదర్శం
-: రజక సంఘం పుల్కల్ మండల అధ్యక్షులు వెంకటేశం





సందేశం టైమ్స్ :పుల్కల్ మండలం ప్రతినిధి 26 సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని పెత్తందారుల చేతిలో అణచి వేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాటాయోధురాలు చాకలి ఐలమ్మ అని రజక సంఘం మండల అధ్యక్షులు వెంకటేశం అన్నారు. శుక్రవారం నాడు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని పుల్కల్ మండల కేంద్రంలో ఆమె కాశి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వెంకటేశం మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగధనుల అమరత్వమేన నీ ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో ప్రశ్నించే తత్వం అలా పడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాం కు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీర నారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాశ్య విగ్రహాన్ని పుల్కల్ మండల కేంద్రంలో ప్రతిష్టించడం జరిగిందన్నారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించా లనే సంకల్పంతో హైదరాబాదులోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరు పెట్టి ఆ వీరనానికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్ఫూర్తితో సబ్బండ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షులు వెంకటేశం మాజీ అధ్యక్షులు నర్సింలు సంఘం యూత్ అధ్యక్షులు ప్రసాద్ కార్యదర్శి దత్తు గౌరవ అధ్యక్షులు నాగయ్య నర్సింలు మల్లేశం యాదయ్య బాల్‌రాజ్ భూమయ్య నందు బాగయ్య ఎల్లయ్య శంకర్ శివకోటి బీరయ్య చందు శివరాజ్ వివిధ గ్రామాల రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ

## -ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26సెప్టెంబర్: తెలంగాణ సాంస్కృతీ సంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ అని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అన్నారు. నారయణఖేడ్ సబ్ కలెక్టరేట్ ఉద్యోగులు, అధికారులు, ఆధ్వర్యంలో శుక్రవారం ఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో సబ్ కలెక్టర్ ఉమా హారతి పాల్గొని గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళా ఉద్యోగులు, వివిధ శాఖలకు సంబంధించిన మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ ఉమా హారతి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ ప్రకృతిని, మహిళా శక్తిని గౌరవిస్తుందన్నారు. తొమ్మిది రోజులు పాటు నిర్వహించే పండుగ భక్తిశ్రద్ధలతో పాటు సామూహిక ఆనందానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. బతుకమ్మ లో ఉపయోగించే గూనుగు పూలు, తంగేడు, బంతి, గులాబీ, తులసి, వంటి పువ్వులు మహిళల భక్తిని మాత్రమే కాదని.. ప్రకృతితో ఉన్న అనుబంధాన్ని కూడా గుర్తుచేస్తాయని సూచించారు. ప్రతి మహిళ బతుకమ్మ సంబరాలను ఆనందంగా జరుపుకోవాలని ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు, అంగన్వాడీ సూపర్వైజర్ ప్రమీల, పశాంతి అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకం : కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట :వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ 130వ జయంతి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %–% "అప్పటి విషమ పరిస్థితులలో వెనుకబాటు వర్గాల హక్కుల కోసం చాకలి ఐలమ్మ ధైర్యంగా పోరాడారు. ఆమె ఆకాంక్షల మేరకు సమాజంలో మార్పు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. రైతాంగ పోరాటంలో, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయంగా నిలుస్తుంది. ఐలమ్మ త్యాగాలు, పోరాట స్ఫూర్తి భావితరానికి దిశానిర్దేశం చేస్తాయి" అని అన్నారు.
అదనపు కలెక్టర్ కే. సీతారామరావు మాట్లాడుతూ %–% "చాకలి ఐలమ్మ పోరాట పటిమతో అన్యాయాన్ని ఎదుర్కొనే ధైర్యశాలిగా, శక్తిగా ఎంతమందికో ఆదర్శంగా నిలిచారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నరసింహ, డీఈవో అశోక్, డిపిఓ యాదగిరి, ఎస్సీ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి శంకర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా సెక్రటరీ దున్న శ్యామ్, బీసీ సంఘం నాయకులు పద్మ, సైదులు, సత్యనారాయణ పిళ్ళై, చల్లమల్ల నరసింహ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా: తెలంగాణ ఉద్యమ చరిత్రలో చిరస్మరణీయమయిన వీరవనిత, రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శంకరంపేట్ పట్టణంలో ఆమె విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ %–%"ఈ భూమి నాది%ొ% పండించిన పంటనాది%ొ% తీసుకెళ్లడానికి దొరెవ్వడు%ొ% నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు" అని చాకలి ఐలమ్మ శబ్దాలను గుర్తు చేస్తూ, ఆమె ధైర్యాన్ని, పోరాట స్ఫూర్తిని కొనియాడారు.
చిట్యాల ఐలమ్మగా పిలవబడే ఆమె, చాకలి ఐలమ్మగా తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో నిలిచిపోయారని, మహిళల ధైర్యసాహసాలకు ఆమె మార్గదర్శకురాలని ఎంపీ శెట్కార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో శంకరంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# తార ప్రభుత్వ కళాశాలలో ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం



సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు సెప్టెంబర్ 26: సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్స్ 2, 3 మరియు 4 ల ఆధ్వర్యంలో 56వ ఎన్.ఎస్.ఎస్. ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ ఎన్. ఎస్.ఎస్. స్వచ్ఛంద సంస్థ పనిచేస్తుందని, మహాత్మా గాంధీ 100వ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ స్వరాజ్యాన్ని సాధించాలనే ఉద్దేశముతో మహాత్మా గాంధీ కన్న కలలను వాస్తవము చేయడానికి, యువతను దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఉద్దేశంతో 1969లో ఎన్ఎస్ఎస్ ని స్థాపించడము జరిగిందని తెలిపినారు. ప్రస్తుతము జాతీయ సేవా పథకం ప్రపంచంలోనే యువతరాన్ని కలిగిన అతి పెద్ద స్వచ్ఛంద సంస్థని, ఎన్.ఎస్.ఎస్. మోటో "నాట్ మీ బట్ యు" అని, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ప్రత్యేక శీతాకాల శిబిరాలు, జాతీయ సమైక్యత శిబిరాల ద్వారా అనేక సామాజిక అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపినారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన డి.అరుణ సంగారెడ్డి జిల్లా టి.బి. కోఆర్డినేటర్ మాట్లాడుతూ టీ.బీ. వ్యాధి గ్రస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడానికి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు యొక్క సహాయము అవసరమని. టీబీ వ్యాధి విస్తరణ, దాని నిర్మూలన విధానాలను వివరించడం జరిగింది. అనంతరం కళాశాలలో ఎన్ఎస్ఎస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వనమహోత్సవము మరియు ఏక్ పేడ్ మాకే నామ్ ఫర్ లో భాగంగా వివిధ రకాల మొక్కలను నాటడం జరిగిందని తెలిపినారు. దేశ అభివృద్ధి యువత పైననే ఆధారపడి ఉంటుందని, యువతను సామాజిక కార్యకలాపాలలో భాగస్వామ్యం చేస్తే త్వరితాభివృద్ధి సాధ్యమవుతుందని, అందులో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం పొందుతున్నారని తెలిపినారు.
ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, సంగారెడ్డి జిల్లా టీబీ కోఆర్డినేటర్ డి. అరుణ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# సదాశివపేట పట్టణంలో సిద్ధార్థ పారామెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహేందర్ చారి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు సెప్టెంబర్ 26: సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలో సిద్ధార్థ పారామెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్ మహేందర్ చారి ఆధ్వర్యంలోఎంగిలి పులా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించరూ. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కళాశాల చేర్మన్ ఠాకూర్ హరిసింగ్ పాల్గొని బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆడపడుచులు పవిత్రంగా భావించే పూల పండుగను బతుకమ్మ పండుగ అని పువ్వులను కూడా దైవంతో కొలిచే ఏకైక పండగ బతుకమ్మ పండగని పిలుచుకుంటారని ఈ తొమ్మిది రోజులు ఎంత ఆనందంతో బతుకమ్మ పండుగ సంబరాలు జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు బతుకమ్మ ఆటలు ఆడి అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# వనదుర్గ అమ్మవారి ఆశీస్సులతో

## మెదక్ జిల్లా సుభిక్షంగా ఉంది కలెక్టర్

## మెదక్ జిల్లా ప్రజలకు దసరా నవరాత్రి శుభాకాంక్షలు కలెక్టర్

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26సెప్టెంబర్ మెదక్ జిల్లా తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత ప్రసిద్ధి గాంచిన పుణ్యం క్షేత్రం ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి ఆలయం కలెక్టర్......ఏడుపాయల వనదుర్గ భవాని అమ్మవారి సేవలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సభ్యులు
ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి నిర్వాహకులు, అర్చకులు ఏడుపాయల కనక దుర్గ భవాని అమ్మవారి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ వనదుర్గ భవాని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు తీర్థప్రసాదాలు అందించి అమ్మవారి ఆశీర్వాదం కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడుపాయల వనదుర్గ భవాని మాత అమ్మవారి ఆలయంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని , భక్తులకు ఎటువంటి అవసకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో దర్శనానికి విచ్చేస్తున్నారన్నారు. భారీ వర్షాలు వరదలు తాకిడి వలన ఆలయ గర్భగుడి వరద తాకిడి లోనే ఉందని ఉత్సవ



విగ్రహాలకే పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. తొమ్మిది రోజులు అమ్మవారు వివిధ అవతారాలు భక్తులకు దర్శనమిస్తారని భక్తులు కోరికలు అమ్మవారి మొరపెట్టుకుంటారన్నారు అధిక వర్షాలు వరదల వలన వరద ఉధృతి భాగ ప్రవహిస్తుందని భక్తులు ఎవరు అత్యుత్సాహం ప్రదర్శించి నీటి ప్రవాహానికి దగ్గరగా వెళ్లి అపాయాలకు గురి కావద్దని సూచించారు. పోలీస్, ఎండోమెంట్ రెవిన్యూ పంచాయతీరాజ్ అన్ని శాఖల సలహాలు సూచనలు పాటిస్తూ భక్తులందరూ సురక్షితంగా ఉండాలని ఆకాంక్షించారు. మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం తరఫున జిల్లాలో ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వట్పల్లి మండలంలో లబ్ధిదారులకు షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ





సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 26సెప్టెంబర్: తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు, వట్పల్లి మండల రైతు వేదికలో షాదీ ముబారక్ మరియు కళ్యాణలక్ష్మి పథకాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపిసిసి ఉపాధ్యక్షులు పట్లోల సంగమేశ్వర్ హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరిస్తున్నాయని, బాలికల వివాహానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని అన్నారు. వట్పల్లి మండలంలోని అనేక గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఈ సందర్భంగా చెక్కులు పొందారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రతాప్, రమేష్ జ్యోషి, ఆత్మ కమిటీ చైర్మన్ కచూర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, నారాయణ గౌడ్, వినయ్ గౌడ్, చంద్రారెడ్డి, సంగారెడ్డి, పత్రి విట్టల్, సుధాకర్ సార్, నర్సింలు, అభిబ్ మియా, దిగంబర్ రావు, నాగన్న, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ పాటిల్, అలీమ్, శివచరణ్, శంకరప్ప, వీరేశం, కళ్యాణ్, రాజు, ప్రవీణ్ గౌడ్, ఖాజా, ఇస్మాయిల్, విజయ్ తదితర నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.



# మద్యం మత్తులో డ్రైవ్ : ఇద్దరు మృతి



శ్రీకాకుళం సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): శ్రీకాకుళం జిల్లా కంచిలి మండలం జలంత్ర కోట జాతీయ రహదారి సమీపంలోని ఒక దాబా వద్ద లారీ అర్ధరాత్రి లారీ డ్రైవర్ కు దాబా నిర్వహకులకు జరిగిన ఘర్షణ అనంతరం తాగిన మైకంలో లారీ నడపడంతో దాబా యజమాని ఆయూబ్ (55) తోపాటు లారీ అడ్డుకునేందుకు వెళ్లిన మధుపురం గ్రామానికి చెందిన డొక్కరి దండాసి (65) అనే వ్యక్తి మృతి చెందాడు. బిల్లు చెల్లించే విషయంలో ఝూర?ండ్ కు చెందిన లారీ డ్రైవర్ ఇబ్రార్ ఖాన్ కి దాబా సిబ్బందికి మధ్య ఘర్షణ తలెత్తింది. ఈ క్రమంలో లారీ డ్రైవర్ మద్యం మత్తులో లారీని నిర్లక్ష్యంగా నడపడంతో దాబా యజమాని అక్కడికక్కడే మృతి చెందగా, లారీ అడ్డుకునేందుకు వెళ్లిన డొక్కరి దండాసి తీవ్రంగా గాయపడి, ఆసుపత్రికి తీసుకువెళ్లే సమయంలో మార్గ మధ్యలో మృతి చెందాడు. సంఘటనపై కంచలి ఎస్సై పారినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని సోంపేట సీఐ మంగరాజు పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు.

# మద్యం మత్తులో తల్లిని చంపిన కొడుకు



బాపట్ల రూరల్, సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): డబ్బులివ్వలేదని మద్యం మత్తులో తల్లిని హతమార్చాడో కుమారుడు. బాపట్ల రూరల్ పోలీసుల కథనం ప్రకారం పూండ్ల గ్రామంలో పి.రమణమ్మ(45) అనే మహిళ పంచాయతీ పారిశుధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. ఆమె కొడుకు జాలయ్య మద్యం తాగి వచ్చి డబ్బులు అడగ్గా ఇచ్చేందుకు నిరాకరించింది. జాలయ్య కోపంతో ఇంట్లో ఉన్న ఇనుప కడ్డీతో తలపై కొట్టడంతో అమె అక్కడిక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# బాలిక కాలిపై ఎక్కిన ఆర్‌టిసి బస్సు



## రద్దీకి సరిపడా బస్సులు నడపాలని విద్యార్థులు, ప్రయాణికుల డిమాండ్

సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): ఉంగుటూరు చేబ్రోలు బస్టాప్ వద్ద ఓ బాలిక బస్సు ఎక్కేందుకు వేచి ఉంది. ఆ బాలిక కాలిపై రావులపాలెం నుంచి ఏలూరు వెళ్తన్న ఆర్‌టిసి బస్సు ఎకడంతో తీవ్ర గాయమైంది. ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేయడంతో స్థానికులు బస్సును ఆపేశారు. ఉచిత బస్సు కారణంగా బస్సులు విపరీతంగా రద్దీగా నడుస్తున్నాయి. దసరా సెలవుల నేపథ్యంలో హాస్టల్ విద్యార్థులు తమ స్వగ్రామాలకు వెళ్లనున్న నేపథ్యంలో మరింత రద్దీ నెలకొంది. ఈ నేపథ్యంలో బస్సు కోసం ప్రయాణికులు ఎక్కేందుకు గుమిగూడారు. ఈ క్రమంలో బస్సు నెమ్మదిగా కదిలి బాలిక కాలిపై ఎక్కేసింది. బాలికను హైవే పెట్రోలింగ్ సిబ్బంది అంబులెన్స్‌లో తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు. ప్రయాణికుల రద్దీకి సరిపడా బస్సులను నడపాలని విద్యార్థులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# లిక్విడ్ ట్యాంకర్ బోల్తా

## క్రేన్‌తో ట్యాంకర్‌ను తీస్తున్న దృశ్యం - తప్పిన పెను ప్రమాదం - డ్రైవర్‌కు స్వల్ప గాయాలు




జి.సిగడాం, సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): రాజాం- చిలకపాలెం ప్రధాన దారి వాంద్రంగి రైల్వే వంతెన సమీపం లో రాత్రి ఇథైల్ ఆల్కహాల్‌తో వెళుతున్న ట్యాంకర్ బోల్తా పడింది. ఒడిశా నుంచి కృష్ణలంక విమానాశ్రయానికి విత్తనాలకు సంబంధించిన లిక్విడ్ ను తరలిస్తున్న ట్యాంకర్ రాజాం- చిలకపాలెం రహదారి మీదుగా వస్తుండగా టైర్ పేలటంతో ఆదుపు తప్పి బోల్తా పడింది. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు. పెను తప్పడంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో స్వల్పంగా గాయపడిన డ్రైవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆనందపురం- వాంద్రంగి రైల్వే వంతెన మధ్య బారీ మలుపు కూడా ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. జి.సిగడాం పోలీసులు, పొందూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. క్రేన్‌తో ట్యాంకర్‌ను బయటకు తీశారు. ఆ సమయంలో రాజాం- చిలకపాలెం రోడ్డులో గంటల కొదీ ట్రాఫిక్ స్తంభించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

# ప్రేమ వ్యవహారంలో గొడవ యువకుడిపై కత్తిపోట్లు



తిరుపతి సిటీ : సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): యువకుడు కత్తిపోట్లకు గురైన ఘటన శుక్రవారం తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని నేతాజీ నగర్ లో జరిగింది. ఓ యువతి ప్రేమ వ్యవహారంలో ఇద్దరు యువకులు గొడవపడ్డారు. మత్తులో ఉన్న యువకులు దినేష్ అనే యువకుడి ఇంటి వద్దకు వెళ్లి బయటకు పిలిపించారు. నేను ప్రేమిస్తున్న యువతిని నీవు ప్రేమిస్తావా ? అంటూ దూషణలాడుతూ దినేష్ పై కత్తితో దారుణంగా దాడి చేశాడు. ఈ దాడిలో గాయపడిన దినేష్ ను వెంటనే కుటుంబీకులు కలిసి రుయా ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కుహల్, గుణ, సునీల్, తేజ సాయి, మరో కొందరిపై హత్యా నేరం కింద తిరుచానూరు సిఐ సునీల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# సింగూర్ ప్రాజెక్టు 10 గేట్ల ధ్వారా దిగువకు నీటి విడుదల

## భయం గుప్పిట్లో పోచారం గ్రామ నివాసులు?

## బీ కంటినిండా నిద్ర లేకుండా చేస్తున్న సింగూరు ప్రాజెక్టు నీరు

## ఊరి చివరకు వచ్చిన మంజీరా నీరు

## తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్న పోచారం గ్రామ ప్రజలు



సందేశం టైమ్స్ :పుల్కల్ మండలం ప్రతినిధి 26సెప్టెంబర్ సంగారెడ్డి జిల్లా: సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని పోచారం గ్రామ ప్రజలు భయం గుప్పెట్లో బిక్కు బిక్కు మంటూ మంటూ జీవనం కొనసాగిస్తున్నారు. పోచారం గ్రామానికి కూత వేటు దూరంలో ఉన్నసింగూరు ప్రాజెక్టు కు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు ఎగువ భాగం నుండి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు రావడంతో ప్రాజెక్టు అధికారులు ఒక్కసారిగా 10 గేట్లు పైకి ఎత్తడంతో సుమారు దిగువకు89125 క్యూసెక్కుల నీటిని ఒక్కసారిగా దిగువకు వదలడంతో సింగూరు ప్రాజెక్టుకు సమీపంలో ఉన్న పోచారం గ్రామ ప్రజలు బిక్కు బిక్కుమంటూ జీవనం కొనసాగిస్తున్నారు ఇప్పటికే గ్రామా సమీపంలోకి మంజీరా నీరు రావడంతో ఏ క్షణంలో ఏమీ జరుగుతుందో నన్ను భయంతో ఆ గ్రామ ప్రజలు కంటి నిండా నిద్రలేక నిద్ర ఆహారాలు మానుకొని రాత్రి పగలు భయం గుప్పిట్లో జీవనం కొనసాగిస్తున్నారు. ఎప్పుడు ఏ క్షణంలో తమ గ్రామంలోకి నీరు వస్తుందోనన్న భయంతో కాలం వెళ్ళ దీస్తున్నారు మరోపక్క సాగుచేసిన పంటలు పూర్తిగా నీట మునగడంతో పంట సాగు కోసం ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధి క వడ్డీలకు రుణాలు తెచ్చి పలు రకాల పంటలు సాగు చేసినప్పటికీ పంటలు చేతికి వచ్చే దశలో ఒకపక్క అధిక వర్షాలు కురుస్తుండడంతో మరో పక్క నుండి సింగూరు నీరు రావడంతో తమ పంటలు పూర్తిగా నీడ మునిగిపోయాయి దీంతో రైతన్నలు తీవ్ర అష్ట కష్టాలు పడుతున్నారు ఇది ఇలా ఉంటే ప్రమాదంలో ఉన్న పోచారం గ్రామాన్ని శుక్రవారం నాడు పుల్కల్ మండల డిప్యూటీ తాసిల్దార్ ఎం పి ఓ పోచారం గ్రామాన్ని సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకవేళ నీటి ప్రవాహం ఎక్కువ అయితే పోచారంగ్రామ ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని గ్రామస్తులకు ధైర్యం చెప్పారు అయినా కూడా గ్రామస్తులకు ఎప్పుడు ఏమీ జరుగుతుందోనన్న భయం లో పోచారం గ్రామ ప్రజలు కంటిమీద కునుకు లేకుండా రాత్రి పగలు బిక్కు బిక్కుమంటూ కాలం వెల్ల దీస్తున్నారు కావున ప్రభుత్వం వెంటనే స్పందించి తమ గ్రామాన్ని పునరావాస గ్రామంగా ప్రకటించి తమకు వేరేచోట కు పునరావాసం కల్పించి తమను ఆదుకోవాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# డిజిటల్ అరెస్టు పేరుతో రూ.51 లక్షలు అపహరణ

## మహిళను మోసగించిన సైబర్ నేరగాళ్లు



ఏలూరు స్పోర్ట్స్ : సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. వృద్ధ మహిళను డిజిటల్ అరెస్టు పేరుతో మోసం చేసి ఆమె వద్ద నుంచి రూ.51 లక్షలు అపహరించారు. ఈ ఘటన ఏలూరు నగరంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు ఆర్‌ఆర్.పేట ప్రాంతానికి చెందిన వృద్ధురాలు మేక రమాదేవి భర్తతో కలిసి జీవిస్తుంది. వీరి పిల్లలు విదేశాల్లో స్థిరపడ్డారు. రమాదేవి కూడా గ్రీన్ కార్డ్ హోల్డర్‌గా ఉన్నారు. ఈ క్రమంలో గత కొన్ని రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ఆమెకు ఫోన్ చేసి మీ ఆధార్ నెంబర్‌పై సిమ్ కొనుగోలు చేసి అసాంఘిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని ఫిర్యాదులు అందాయని తెలిపారు. అనంతరం వీడియో కాల్‌లో ఎస్ఐ దుస్తుల్లో ఉన్న ఒక వ్యక్తి తాను బెంగళూరుకు చెందిన పోలీసు అధికారినని, మీపై ముంబై ప్రాంతంలో బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, వాటి ద్వారా నేరస్తులకు నగదు బదిలీ అయిందని, మీపై కేసులు నమోదయ్యాయని బెదిరింపులకు గురిచేశాడు. వాటికి సంబంధించిన నకిలీ పత్రాలను కూడా వాట్సాప్ ద్వారా ఆమెకు షేర్ చేశాడు. అంతటితో ఆగకుండా నకిలీ అరెస్టు పత్రాలను కూడా ఆమెకు పంపారు. మిమ్మల్ని డిజిటల్ అరెస్ట చేస్తున్నామని తెలిపారు. దీంతో రమాదేవి భయభ్రాంతులకు గురై వెంటనే ఆ కేసు నుంచి బయట పడేయమని వారిని కోరారు. అందుకు దఫాదఫాలుగా రూ.51 లక్షలు వారికి చెల్లించారు. చివరకు తాను మోసపోయినట్లు గుర్తించి రెండో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏలూరు రెండో పట్టణ సిఐ అశోక్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి



కర్నూలు లీగల్, సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): బాల్య వివాహాలను అరికట్టాలని, ఈ సాంఘిక దురాచారానికి అందరూ స్వస్తి పలకాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి కోరారు. న్యాయ సేవాసదన్ భవన్‌లో సమావేశం నిర్వహించారు. పురోహితులు, ఫాస్టర్లు, ఖాజీలు, ఆలయాల ఈవోలకు అవగాహన ఉండాలని, బాల్య వివాహాల కోసం వస్తే టోల్‌ఫ్రీ.నెం.15100కు ఫోన్ చేయాలన్నారు. ఐసీడీఎస్ అధికారి శారద మాట్లాడుతూ కొత్త చట్టాల ప్రకారం బాల్య వివాహాలు చేసిన వారికి రెండు సంవత్సరాల కఠిన కారాగారశిక్షపడుతుందన్నారు. లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, నగర బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సండే చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, ఖాజీలు, ఫాస్టర్లు, బచ్‌పన్ బచావో ఎన్జీవో మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# చిచ్చురేపిన కుటుంబ కలహాలు



రణస్థలం సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): కుటుంబ కలహాలు ఇద్దరి ప్రాణాలు బలిగొన్నాయి. ఓ వ్యక్తి తన కూతురుకు పురుగుమందు తాగించి తానూ ఆత్మహత్య చేసుకున్నారు. రణస్థలం మండలం సంచాంలో ఈ ఘోరం చోటుచేసుకుంది. జేఆర్‌పురం పోలీసులు తెలిపిన వివరాల మేరకు సంచాం గ్రామానికి చెందిన దుపాడ సంతోష్ (40) అనే వ్యక్తి విశాఖలో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అక్కడే కుటుంబంతో నివాసముంటున్నాడు. అయితే కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలో సంచాం వచ్చిన సంతోష్ ముందుగా పురుగుమందు తాగాడు. తర్వాత కుమార్తె హైమాకు తాగించాడు. సంతోష్ అక్కడికక్కడే చనిపోయాడు. తీవ్రఅస్వస్థతకు గురైన హైమాను కుటుంబసభ్యులు శ్రీకాకుళంలోని రిమ్స్‌కు తరలించారు. చికిత్సపొందుతూ బాలిక సైతం మృతిచెందింది. హైమా శ్రీకాకుళంలో ఆరో తరగతి చదువుతున్నట్టు సమాచారం. సంతోష్ తండ్రి దుప్పాడ సూర్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు జేఆర్‌పురం పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టమోటా పడిపోయిన ధరలు



ప్యాపిలి, సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): టమోటా ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. ప్యాపిలి మార్కెట్లో టమోటా కిలో ధర కేవలం రూ. 2 మాత్రమే పలికింది. మూడు రోజులుగా వర్షాలు పడుతుండటంతో రైతులు టమోటాలను కోయలేదు. వర్షం నిలిచిపోవడంతో మార్కెట్‌కు టమోటాలను రైతులు అధికంగా తరలించారు. దీంతో ధరలు పూర్తిగా పడిపోయాయి. 25 కిలోల బాక్సు రూ. 50 నుంచి రూ. 70మించి పలకలేదు. రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వ్యాపారుల కమీషన్ పోగా తమకు రవాణా చార్జీలు కూడా రావని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి టమోటాకు పెట్టుబడులు పెట్టామని ధరలు ఇలా ఉంటే అప్పులు ఎలా తీర్చుకోవాలని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి టమోటాకు గిట్టుబాటు ధర కల్పించాలని వారు కోరుతున్నారు.

# జీవిత ఖైదీకి గోల్డ్ మెడల్

## ఓపెన్ డిగ్రీలో అత్యుత్తమ ప్రతిభ
## హత్య కేసులో యుగంధర్‌కు జీవిత ఖైదు
## కడప సెంట్రల్ జైల్లో శిక్ష అనుభవిస్తూ నాలుగు బీఏలు, మూడు ఎంఏలు పూర్తి

కడప క్రైం సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్):: ఆయనో హత్య కేసులో శిక్ష అనుభవిస్తున్న జీవిత ఖైదు. జైల్లో ఉంటూనే ఓపెన్ విద్య విధానంలో నాలుగు బీఏలు, మూడు ఎంఏలు పూర్తి చేశాడు. తాజాగా డిగ్రీలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి గోల్డ్‌మెడల్‌కు ఎంపికయ్యాడు. గునుకుల యుగంధర్ అనే ఆ వ్యక్తి పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ సబ్జెక్టులుగా బీఏ పూర్తి చేశారు. ఇందులో మొత్తం 8.02 జీపీఏ సాధించి గోల్డ్ మెడల్‌కు ఎంపికయ్యారు. ఈనెల 30న హైదరాబాద్‌లో జరిగే 26వ స్నాతకోత్సవంలో మెడల్ పొందేందుకు వర్సిటీ నుంచి ఆహ్వానం లభించింది. తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం జంగాలపల్లెకు చెందిన యుగంధర్‌కు ఓ హత్య కేసులో 2011లో జీవిత ఖైదు శిక్షపడింది. ఆయన కడప కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నాడు. కాగా, దాదాపు 15 సంవత్సరాలుగా శిక్ష అనుభవిస్తున్న తన కుమారుడు యుగంధర్‌కు క్షమాభిక్ష పెట్టాలని అతని తల్లి చెంగమ్మ కోరారు. గురువారం ఆమె కడప సెంట్రల్ జైలు వద్ద మీడియాతో మాట్లాడారు. తన కుమారుడు చదువుల్లో గోల్డ్ మెడల్ సాధించాడని, సత్ప్రవర్తన కలిగి ఉన్నాడని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ ఆవేదనను గుర్తించి, తన బిడ్డను క్షమాభిక్ష కింద విడుదల చేయాలని కోరారు.

# గోవులను వధించి నూనె తయారీ



తుని రూరల్, సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): కాకినాడ జిల్లా తునిలో దారుణం వెలుగుచూసింది. పవిత్రమైన గోవులను వధించే ముఠా గుట్టురట్టు అయింది. తుని కేంద్రంగా కొన్నేళ్లుగా సాగుతున్న ఈ వ్యవహారంపై పోలీసులు దృష్టి సారి ంచారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు తుని సీఐ గీతా రామకృష్ణ బృందం పట్టణ శివారు రామకృష్ణా కాలనీలో ఆకస్మిక దాడులు చేశారు. అదే ప్రాంతంలో తాండవ నదీ తీరాన ఆ నుకుని ఒక ఇంట్లో గోవులను దాచిపెట్టి వధించి ఆయిల్ తయారు చేస్తున్నట్టు గుర్తించారు. గో మాంసంతో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ గీతారామకృష్ణ మాట్లాడుతూ ఇదే ప్రాంతంలో 2023లో గో మాంసం ఆయిల్ తయారీపై దాడి చేయగా ఇదే రీతిన గో మాంసం, ఆయిల్ పట్టుబడిందని కేసు నమోదు చేశామన్నారు. అదే వ్యక్తులు ఇప్పుడు ఈ వ్యవహారాన్ని నడిపిస్తున్నట్టు తెలిసిందన్నారు. స్థానిక వీఆర్వో, వెటర్నరీ డిపార్టుమెంట్‌తో కలిసి దాడులు చేశామని.. 8 టిన్నుల్లో గో మాంసం నుంచి తీసిన నూనెలు, గో మాం సం సీఐ పట్టుపడిందని తెలిపారు. మహ్మద్ సంసరే, మహ్మద్ హారీ ఫ్, మహ్మర్ ఇరీస్, బానేపల్లి మహేష్‌లను అదుపులోకి తీసు కుని కేసు నమోదు చేశామన్నారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# నకిలీ విత్తనాలతో ముంచారు



## ఒక్కొక్క మొక్కకు ఐదు కంకులు
## %రోడ్డెక్కిన మొక్కజొన్న రైతులు
## పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు

నందికొట్కూరు, సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): ఎంతో నమ్మకంతో మొక్కజొన్న విత్తనాలను కొనుగోలుచేసిన రైతులను కొన్ని దుకాణాలు నకిలీలతో నిలువునా ముంచాయి. నందికొట్కూరు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు పట్టణంలోని ర్యాలీ నిర్వహించి, పటేల్ సెంటర్‌లో బైఠాయించి రాస్తారోకో చేశారు. రైతులు చేపట్టిన ఆందోళనకి వామపక్ష పార్టీల నాయకులు నరసింహులు, రఘురాంమూర్తి, నాగేశ్వర రావు, పక్కీర్‌సాహెబ్, వెంకటేశ్వర్లు మద్దతు తెలిపారు. రైతుసంఘం నాయకుడు రవి శెట్టి మాట్లాడుతూ జూన్, జూలై నెలల్లో శ్రీపల్లవి హైబ్రిడ్ సీడ్స్, శ్రీవెంకటేశ్వర విత్తనాల దుకాణంలో జిల్135, మరికొన్ని దుకాణాల్లో కార్గిల్ 9133 రకం విత్తనాలను రైతులు కొనుగోలు చేశారన్నారు. ఈ విత్తనాలతో ఒక్క నందికొట్కూరులోనే 500 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేసినట్లు తెలిపారు. ఖరీఫ్ ప్రారంభంలోనే విత్తనా లను నాటామని సరైన వర్షాలు కురవడంతో దిగుబడుగులు ఆశాజనకంగా ఉంటా యనుకుంటే ఒక్కొక్క మొక్కకు ఐదు కంకులొచ్చాయని, అందులో ఏఒక్క కంకికి కూడా విత్తనాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. నకిలీ విత్తనాలు అందజేసిన దుకాణం, కంపెనీలపై చర్యలు తీసుకోవాలని పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ చంద్రశేఖర్ ఏవో షేక్షావలిని పిలిపించి పొలాలను పరిశీలించారు.

### పదేపదే మోసం చేస్తున్నా..

శ్రీపల్లవి హైబ్రిడ్ దుకాణం నకిలీ విత్తనాలను అందజేస్తూ తమను పదేపదే మోసం చేస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా వరి, మినుములు, మిరప, మొక్కజొన్న నకిలీ విత్తనాలను కొనుగోలుచేసి మోసపోయామని రైతులు పలుమార్లు ఫిర్యాదులు చేసిన దాఖలాలున్నాయి. జిల్ 135 కంపెనీ డీలర్‌షిప్ ఉన్నది వెంకటేశ్వర విత్తనాల దుకాణానికి ఉండగా శ్రీపల్లవి హైబ్రిడ్ దుఖాణంలో కూడా ఇదే కంపెనీ విత్తనాలను రైతులకు అమ్మడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ షాపుపై వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోకపోవడంలో అంతర్యమేమిటో తెలియడం లేదు.

# ఆటో డ్రైవర్ నిజాయితీ.. ఐఫోన్ అప్పగింత



కర్నూలు క్రైం సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): నగరానికి చెందిన ఆటోడ్రైవర్ రవికుమార్ నిజాయతీ చాటుకుని ప్రయాణికుడు మరచిపోయిన ఐఫోన్‌ను తిరిగి అప్పజెప్పాడు. వివరాల మేరకు.. అభిరాం అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి మౌర్యఇన్ జంక్షన్‌లో ఆటో ఎక్కి బాబా బృందావన్ నగర్‌లో దిగాడు. ఆటోలో తన ఐ ఫోన్‌ను మరిచిపోయాడు. అనంతరం ఆటో డ్రైవర్ వెంకటరమణ కాలనీకి వెళ్లి పెట్రోల్ పోయించే సమయంలో సీటుపై ఉన్న ఐఫోన్‌ను గమనించి, తాను దింపిన ప్రయాణొకుడి ఇంటికి వెళ్లి ఫోన్‌ను అప్పగించాడు. ప్రయాణికుడు అభిరాం విషయాన్ని పోలీసులకు తెలపడంతో నాలుగో పట్టణ సీఐ విక్రమసింహ ఆటో డ్రైవర్‌ను అభినందించాడు.తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 11 మందికి కోర్టు జరిమాన విధించింది. వివరాల మేరకు.. వారం రోజులుగా ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్‌తనిఖీలు చేశారు. 11 మంది మద్యం తాగి పట్టుబడటంతో గురువారం నిందితు లను కోర్టులో హాజరు పరిచారు. న్యాయా ధికారి ఒక్కొక్కరికి రూ. 10వేల జరిమానా విదించినట్లు ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దీన్ తెలిపారు.

# ఆధార్‌తో వాహనాల అనుసంధానం




విశాఖపట్నం, సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): మోటారు సైకిల్ నుంచి భారీ వాహనం వరకూ అన్నింటినీ యజమానుల ఆధార్ నంబరుతో అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన డేటాను జిల్లాకు పంపింది. సంక్షేమ పథకాల అమలుకు ఇది ఎంతో కీలకంగా మారనున్నది. విశాఖ జిల్లాలో సుమారు 16 లక్షల వాహనాలు ఉన్నాయి. వాటిని యజమానుల ఆధార్ నంబరుతో అనుసంధానం చేయాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించింది. గతంలో ఒకసారి వాహనదారుల వివరాలు పంపి ఆధార్‌తో అనుసంధానం చేయాలని సూచించినప్పుడు సుమారు మూడు లక్షల మందే ముందుకువచ్చారు. ఈ పర్యాయం అలా కాకుండా ప్రతి వాహనాన్ని ఆధార్ నంబరుతో అనుసంధానం చేసే బాధ్యత గ్రామ/వార్డు సచివాలయానికి అప్పగించారు.జిల్లాలో గల 607 సచివాలయాల సిబ్బంది తమ పరిధిలో వాహనదారులకు ఫోన్ చేసి ఆధార్ నంబరుతో వారి వాహనాలు అనుసంధానం చేసేలా చూడాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. సుమారు 16 లక్షల వాహనాలను ఆధార్ నంబరుతో అనుసంధానం చేసే ప్రక్రియ పూర్తిచేయడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని సంబంధిత అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రతి వాహనదారుడి నుంచి అతని పేరు, వృత్తి, చిరునామా, వాహనం నంబరు, రకం తదితర అంశాలను నమోదుచేయనున్నారు. ఈ ప్రక్రియలో కొన్ని ఇబ్బందులున్నాయని సచివాలయ సిబ్బంది అభిప్రాయపడుతున్నారు. వ్యక్తిగత వాహనాల వరకు అది కూడా వాహనదారుడి వద్ద సంబంధిత వాహనం ఉంటే ఆధార్‌తో అనుసంధానం చేయడం కొంతవరకు సులువుగా ఉంటుందని చెబుతున్నారు. ఒకవేళ వాహనం విక్రయించిన తరువాత దాని రిజిస్ట్రేషన్ బదలాయింపు జరగకపోతే అనుసంధానం చేయడం ఇబ్బందిగా ఉంటుందని వ్యాఖ్యానిస్తున్నారు. కంపెనీ వాహనాలు, ప్రభుత్వ కార్యాలయాలకు చెందిన వాహనాలు, పెద్దపెద్ద ట్రాన్స్‌పోర్టు కంపెనీల వాహనాలకు ఆధార్ నంబరుతో అనుసంధానం చేయడం అంత సులువు కాదని సచివాలయ ఉద్యోగి ఒకరు అభిప్రాయపడ్డారు. మిగతా వాహనాలకు సంబంధించి ఆయా కంపెనీలు, ప్రభుత్వ కార్యాలయాలు, ట్రాన్స్‌పోర్టు కంపెనీలకు ప్రత్యేకించి లేఖలు రాసి వివరాలు తీసుకోవాల్సి ఉంటుంది. తూర్పు నావికాదళానికి చెందిన వాహనాలు అనుసంధానం చేయడానికి జిల్లా యంత్రాంగం ద్వారా ప్రయత్నించాల్సి ఉందని పేర్కొంటున్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి చెందిందని..



ఎల్.ఎన్.పేట సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): మండలంలోని స్కాట్‌పేట గ్రామానికి చెందిన తొగరాపు లోచన(21) అనే బాలింత శ్రీకాకుళం రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది. కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... లోచనను రెండో కాన్పు కోసం ఈ నెల 22న శ్రీకాకుళం రిమ్స్‌లో చేర్పించారు. ఆమె పరిస్థితి అప్పటికే ఇబ్బందికరంగా ఉంది. సాధారణ కాన్పు అవుతుందని చెబుతూ వైద్యులు, సిబ్బంది మంగళవారం వరకు నిరీక్షించారని కుటుంబ సభ్యులు తెలిపారు. లోచన పరిస్థితి మరింత విషమించడంతో వైద్యాధికారులు వెంటనే ఆపరేషన్ చేసి ప్రసవం చేయించారు. ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చింది. నాటికి లోచన పరిస్థితి తీవ్రంగా విషమించటంతో రిమ్స్ వైద్యులు చేతులెత్తేశారు. అప్పటికప్పుడు విశాఖపట్నం కేజీహెచ్‌కు రిఫర్ చేశారని కుటుంబసభ్యులు తెలిపారు. దీంతో కేజీహెచ్‌కు తరలించి.. పరీక్షలు చేసేటప్పటికే లోచన మృతిచెందిందని అక్కడి వైద్యులు నిర్ధారించారు. దీంతో బుధవారం రాత్రి మృతదేహాన్ని స్వగ్రామం స్కాట్‌పేటకు తీసుకు వచ్చారు. రిమ్స్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే బాలింత లోచన మృతి చెందిందని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్థులు ఆరోపిస్తూ గురువారం ఉదయం అలికాం-బత్తిలి ప్రధాన రోడ్డుపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న సుబుజ్జిలి ఎస్ఐ బి.హైమావతి సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించవద్దని మృతురాలి కుటుంబ సభ్యులు, గ్రామస్థులను కోరారు. లోచన మృతికి వైద్యుల నిర్లక్ష్యం కారణమైతే పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. దీంతో వారు ఆందోళనను విరమించారు. మృతురాలికి భర్త ఉదయ్‌కుమార్, రెండేళ్ల కుమారుడు ఉన్నారు.

# మూసీ వెంట ట్రంకులైన్లు..



హైదరాబాద్ సిటీ: సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): మూసీనదిలో చుక్క మురుగునీరు కూడా చేరకుండా ట్రంక్‌లైన్లను నిర్మించేందుకు వాటర్‌బోర్డుప్రతిపాదనలు సిద్ధం చేసింది. మురుగు పూర్తిగా ట్రంక్‌లైన్లలో చేరేలా చర్యలు చేపడుతూ, వీటిని ఎస్టీపీలకు మళ్లించేలా చర్యలు తీసుకోనుంది. దీంతో మూసీనదిలో మురుగునీరు చుక్క కూడా కలవదని, స్వచ్ఛమైన గోదావరి జలాలను మూసీనదిలో ప్రవహింపజేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.అందులో భాగంగా పశ్చిమాన ఔటర్ రింగ్‌రోడ్డు (నార్సింగి) నుంచి తూర్పున ఔటర్ రింగ్‌రోడ్డు (గౌరెల్లి)వరకు మూసీనది వెంట ట్రంక్‌లైన్ల నిర్మాణానికి రూ.4,700కోట్ల అంచనా వ్యయంతో చేసిన ప్రతిపాదనలను వాటర్‌బోర్డు ఇటీవల ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రతిపాదనలకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయగానే టెండర్ ప్రక్రియను చేపట్టనున్నారు.

# వెంటాడిన మృత్యువు



కేసముద్రం సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): మండలంలోని నారాయణపురం గ్రామంలో బాలుడిని మృత్యు వు వెంటాడింది. జూలై 31న గుర్తుతెలియని దుండగులు చిన్నారి గొంతు కోయగా, ఈ నెల 24న ఉరి వేసి చంపినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వివరాలిలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన ఉపేందర్‌–శిరీషకు ముగ్గురు కుమారులు మనీష్‌కుమార్ (6), మోక్షిత్, నిహాల్ (లేట్) జన్మించారు.%జూలై 31న తెల్లవారుజామున మనీష్‌కుమార్ నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మెడపై కత్తితో దాడి చేయగా కేకలు వేయడంతో పారిపోయారు. చికిత్స చేయించగా కోలుకున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 24న ఉపేందర్ డ్రైవర్ పనికి వెళ్లగా, నాయనమ్మ మంగమ్మ పత్తి తీయడానికి, తాత ఎల్లయ్య మేకలు కాయడానికి వెళ్లారు.తల్లి శిరీష ఇంటి సమీపంలో కాలనీవాసులతో కలిసి బతుకమ్మ ఆట ఆడడానికి వెళ్లింది. మంగమ్మ సాయంత్రం ఇంటికి వచ్చి లోపలికి వెళ్లి చూడగా మనీష్‌కుమార్ మృతి చెంది ఉన్నాడు. మెడ చుట్టు నల్లగా కమిలి ఉండడంతో ఉరి వేసి చంపి ఉంటారని గ్రామస్తులు భావిస్తున్నారు. బాలుడిని కక్షగట్టి చంపాల్సిన అవసరం ఎవరికి ఉంటుందని చర్చించుకుంటున్నారు.జనవరిలో నిహాల్ మృతి..చిన్న కుమారుడు నిహాల్ ఈ ఏడాది జనవరిలో ఇంటి ఆవరణలో ఉన్న నీటి సంపులో పడి మృతి చెందాడు. మొదట రెండు సార్లు నీటి సంపులో పడి ప్రాణాలతో బయటపడ్డాడు. అయితే మనీష్ కుమార్‌పై కత్తితో దాడి జరగడం, తర్వాత చనిపోవడంతో చిన్న కుమారుడు నిహాల్ మృతిపై కూడా గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# వ్యాధుల నివారణకు వ్యాక్సినేషన్




ఖమ్మం సిటీ,"సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): వ్యాధుల నివారణ చర్యల్లో భాగంగా ముందస్తుగా హెల్త్ కేర్ సర్వీస్ ప్రొవైడర్స్‌కు వ్యాక్సినేషన్ చేస్తున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతీబాయి తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆదేశాల మేరకు ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెపటైటిస్–బీ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ టి.శంకర్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు, ఆఫీస్ సిబ్బందికి దగ్గరుండి టీకాలు వేయించారు.%ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ హెపటైటిస్–బీ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే ప్రమాదకరమైన వైరల్ వ్యాధి అని, రక్తం, శరీర ద్రవాలతో ప్రత్యక్ష సంబంధం కారణంగా హెల్త్ కేర్ వర్కర్స్ ఎక్కువగా ఈ వ్యాధి బారిన పడుతుంటారని తెలిపారు. అందుకోసం అత్యంత సురక్షితమైన, ప్రభావవంతమైన టీకాను అందిస్తున్నామని చెప్పారు. మొత్తం 811 మందికి హెపటైటిస్–బీ వ్యాక్సిన్ ఇచ్చారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌వో పి.వెంకటరమణ, డాక్టర్ రాజేశ్వరరావు, డాక్టర్ సరిత, డాక్టర్ కేసగాని సృజనగౌడ్, డాక్టర్ రమాదేవి, డాక్టర్ సమతారాణి, డాక్టర్ ప్రీతి పాల్గొన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో డీఎంహెచ్‌వో తనిఖీలు

ఖమ్మం నగరంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రులను డీఎంహెచ్‌వో డాక్టర్ బి.కళావతీబాయి తనిఖీ చేశారు. ముస్తఫా నగర్‌లోని యూపీహెచ్‌సీ, పాత మున్సిపాలిటీ వద్ద ఏర్పాటు చేసిన సెంటర్‌ను ఆమె సందర్శించారు. ఆయా కేంద్రాల్లోని ఓపీ రికార్డులు, ల్యాబ్, ఫార్మసీ, ఇతర రిజిస్టర్లతోపాటు ఆరోగ్య కేంద్రం సేవలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. వివిధ సేవల నిమిత్తం వచ్చిన రోగులతో మమేకమై అక్కడి పరిస్థితులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది దవాఖానకు వచ్చే రోగులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. సెల్‌ఫోన్స్ వినియోగం తగ్గించి రోగులతో నేరుగా మాట్లాడి నాణ్యమైన సేవలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సీనియర్ సిటిజన్స్, గర్భిణులను జాగ్రత్తగా చూడాలని ఆదేశించారు.

# అక్టోబర్ 9 నుంచి హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు

రామగిరి సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్):: నల్లగొండ జిల్లా కేంద్రంలోని హజరత్ సయ్యద్ షా లతీఫ్ ఉల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలు అక్టోబర్ 9 నుండి ప్రారంభం కానున్నట్లు కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఉర్సు కమిటీ, ఇనాంధార్ ముతవలీల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సమావేశానికి మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉర్సు ప్రారంభ వేడుకల సందర్భంగా అక్టోబర్ 9న గంధం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాలు నెల రోజుల పాటు కొనసాగనున్నట్లు చెప్పారు. గంధం ఊరేగింపులో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొననున్నట్టు తెలిపారు.%ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి డీఈ అశోక్, మాజీ కౌన్సిలర్ నవీన్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఇబ్రహీం, ఇంతియాజ్, సిపిఎం నాయకులు హాశం సాబ్, మసి అడ్వకేట్, ఇనాంధార్ %–% ముతవల్లీలు సయ్యద్ సమీయుల్లా ఖాద్రి, సయ్యద్ గౌస్ ఉల్లా ఖ ఇర్ఫాన్, షఫీ పాల్గొన్నారు.

# రద్దయిన ఇంటి నంబర్ తో రిజిస్ట్రేషనెలా?!

**కలెక్టర్ ఆదేశాలతో ఎంక్వైరీ చేసి ఇంటి నంబర్ తొలగించిన మున్సిపల్ కమిషనర్**

**ఆన్‌లైన్ నుంచి తీసివేసినా.. హద్దులు మారుస్తూ డాక్యుమెంట్**

**ఇదే అదనుగా చెలరేగిపోతున్న ఓ అధికార పార్టీ లీడర్**

**కలెక్టర్ ఆర్డర్ తుంగలో తొక్కిన అక్రమార్కులు**

**న్యాయం చేయాలంటూ మంత్రి వివేక్, కలెక్టర్‌ను వేడుకుంటున్న బాధితుడు**



మంచిర్యాల సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్): చెన్నూర్ పట్టణంలోని భూమిపై కన్నేసిన ఓ కాంగ్రెస్ లీడర్ అక్రమాలకు తెరలేపాడు. ఫేక్ ఇంటి నంబర్‌తో ఆ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించి కాజేయాలని చూడగా, బాధితుడు కలెక్టర్‌ను ఆశ్రయించడంతో అసలు బాగోతం బయటపడింది. ఈ విషయ మై విచారణ చేపట్టిన అధికారులు అసలు అక్కడ ఇల్లే లేదని, అక్రమంగా ఇంటి నంబర్ పొందారని నిర్ధారించి, ఆపై ఆన్‌లైన్ నుంచి ఆ ఇంటి నంబర్‌ను తొలగించారు. ఇంత వరకు బాగానే ఉన్నా సదరు 'హస్తం' నేత క్యాన్సల్ చేసిన అదే ఇంటి నంబర్‌తో మరో డాక్యుమెంట్ చేయించగా, ఇక ఏం చేయాలో తోచక బాధితుడు న్యాయం కోసం ప్రాధేయపడుతున్నాడు.మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరుగుతున్న అక్రమాలపై గతవారం లో 'రూ.40 వేలిస్తే.. ఏ ప్లాటైనా రిజిస్ట్రేషన్' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఆ వార్త చూసిన చెన్నూర్‌కు చెందిన ఓ బాధితుడు తనకు న్యాయం జరుగుతుందన్న ఉద్దేశంతో 'ను ఆశ్రయించా డు. ఇటీవల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన పొరపాటు గురించి వివరించాడు. కలెక్టర్ ఆదేశాలతో రద్దు చేయబడి, ఆన్‌లైన్ నుంచి తొలగించబడిన ఇం టి నంబర్‌ను ఆధారంగా చేసుకొని సబ్ రిజిస్ట్రార్ డా క్యుమెంట్ చేయడంతో ఇబ్బందులు పడుతున్నానని.. తనకు న్యాయం చేయాల్సిన అధికారులే.. అక్రమార్కులు, అధికార పార్టీ నాయకులతో కలిసి తనను మానసిక క్షోభకు గురిచేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఇంటి నంబర్‌తో డాక్యుమెంట్ చేసేటప్పుడే ఆ ఇంటి నంబర్ ఆన్‌లైన్‌లో ఉందా.. లేదా.. అసలు అక్కడ ఇల్లు ఉందా.. దానికి సంబంధించిన ఫొటోలు ఏమైనా ఉన్నాయా.. అని చెక్ చేయకుండా సబ్‌రిజిస్ట్రార్ హద్దుల సవరణ చేస్తూ డాక్యుమెంట్ చే యడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారంటున్నా డు. అసలు ఏం జరిగిందో ఆయన కథనం ప్రకారం..కన్నేసిన కాంగ్రెస్ లీడర్..చెన్నూర్ అంబేద్కర్ కాలనీలో సర్వే నంబర్ 992/ఎ/1బీ1/2 లో బాసింగాల సాయి జయంత్, తండ్రి భద్రయ్య(బాధితుడు) 435.55 చదరపు గజాల భూమిని బొడ్ల శ్రీరాములు అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశాడు. కాగా, ఈ భూమిపై కన్నేసిన ఓ కాంగ్రెస్ పార్టీ లీడర్.. బొడ్ల సత్యనారాయణ అనే వ్యక్తిని రంగంలోకి దింపాడు. ఎలాంటి డాక్యుమెంట్లు లేనప్పటికీ.. ఈ భూమిలో ఇల్లు ఉన్నట్లు చెన్నూర్ మున్సిపాలిటీ నుంచి ఓ ఫేక్ ఇంటి నంబర్ తెచ్చుకొని దాని ఆధారంగా బొడ్ల సత్యనారాయణ పేరుమీదకు భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. అనంతరం దాని ఆధారంగా సదరు వ్యక్తి నుంచి తనకు ఆ భూమిని విక్రయిస్తున్నట్లు ఆ కాంగ్రెస్ లీడర్ మరో డాక్యుమెంట్ తయారు చేశాడు.

ఆపై నేరుగా రంగంలోకి దిగి ఈ భూమి తనదేనంటూ.. ఇక్కడికి నుంచి వెళ్లిపోవాలంటూ హుకుం జారీ చేశాడు. దీంతో ఏం జరిగిందా అని బాధితుడు ఆరా తీశాడు. లేని ఇల్లును ఉన్నట్లుగా చూపించి, ఇంటి నంబర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు నిర్ధారించుకొని మున్సిపాలిటీలో దరఖాస్తు చేశారు. బొడ్ల సత్యనారాయణకు జారీ చేసిన ఇంటి నంబర్ 7-15/1ఏ ఎక్కడ ఉందో చూపించాలని, ఆ ఇల్లు ఉన్న స్థలానికి సంబంధించి యాజమాని సమర్పించిన భూమి హక్కు పత్రాలు కావాలని మున్సిపాలిటీకి బాధితుడు దరఖాస్తు చేసుకున్నాడు.

# వర్షాకాలం.. కష్టకాలం..



**భారీ వర్షాలతో ఉప్పొంగుతున్న వాగులు**

**రోడ్లు, వంతెనలు లేకపోవడంతో అవస్థలు**

**గిరిజనులకు బయటి ప్రపంచంతో సంబంధాలు కట్**

**మృతదేహాలను తీసుకెళ్లాలన్నా.. బడికెళ్లాలన్నా కష్టమే..**

సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్):కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లావాసులు వర్షాకాలం వచ్చిందంటే నరకం అనుభవిస్తున్నారు. మామూలు వర్షాలతోపాటు భారీ వర్షాలు కురిసినప్పుడు బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోతున్నాయి. వాగులు ఉప్పొంగినప్పుడు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బతుకుతున్నారు. వాగులపై వంతెనలు లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకే రాకపోకలకు అంతరాయం కలుగుతున్నది. దాదాపు నాలుగు నెలలపాటు బిక్కుబిక్కు అంటూ తండాలు, గూడేల్లోనే ఉంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రహదారులపై దృష్టి పెట్టకపోవడంతో ప్రజలు అవస్థలు తప్పడం లేదు.ఆసిఫాబాద్ జిల్లాకేంద్రానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుండి వంతెన నిర్మాణానికి నోచుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మారుమూల మండలాలైన తిర్యాణి, లింగాపూర్ మండలాలవాసుల దుస్థితి దయనీయంగా ఉంది. చింతలమానేపల్లి మండలంలోని బాబాసాగర్, నాయికపు గూడా మధ్య వాగుపై వంతెన లేకపోవడం.. కేతిని–దిందా మధ్య వాగుపై, రణవెల్లి–టేకం గూడా మధ్యన ఉన్న వాగులపై బ్రిడ్జీలు లేకపోవడంతో రాకపోకలు సక్రమంగా కొనసాగడం లేదు.వాగులు పొంగితే తగ్గే వరకు ఆగాల్సి వస్తున్నది. కొత్మీర్–దుబ్బగూడ మధ్య, దహెగాం–కల్వాడ వాగులపై వంతెనలు లేకపోవడంతో రాకపోకలు నిలిచిపోతున్నాయి. తిర్యాణి మండలంలోని గుండాల, మంగి గ్రామాలకు రహదారులు లేక గిరిజనులు అవస్థలు పడుతున్నారు. బెజ్జూర్ మండలంలోని సోమిని–బెజ్జూర్ మధ్య రెండు వంతెనలు అసంపూర్తిగా ఉన్నాయి. అటవీ శాఖ అనుమతులు లేక నిలిచిపోయాయి.ప్రస్తుతం టైగర్ కారిడార్ కావడంతో వంతెనలు పూర్తి అవుతాయనే నమ్మకం కూడా లేదు. ఈ వంతెనలు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో బెజ్జూర్ మండలంలోని సుస్మీర్, గెర్రెగూడా, సోమని, ఇప్పలగూడా, మూగవెల్లి, దొడ్డిగూడా, నాగవెల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఇలా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో అటవీ శాఖ అనుమతులు లేక సుమారు 30 రోడ్లు, వంతెనలు నిలిచిపోయాయి. వర్షాకాలం ముగిసే వరకు మారుమూల గిరిజన గ్రామాలకు దారికష్టాలు తప్పడం లేదు.మృతదేహాన్ని భుజాలపై మోసుకొని..కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని కరంజీవాడ గ్రామానికి చెందిన పంచాయతీ కార్మికుడు మండాడి కోసు ఇటీవల అనారోగ్యంతో ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతదేహాన్ని ఇంటికి తీసుకొస్తుండగా తాజాగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తున్న అనార్‌పల్లి వాగు అడ్డంకిగా మారింది. దీంతో గ్రామ సులు మృతదేహాన్ని భుజాలపై మోసుకొని వాగు దాటి స్వగ్రామానికి చేరుకున్నారు. అనంతరం అత్యక్రియలు నిర్వహించారు.

# పేరుకే జిల్లా ఆసుపత్రి



సెప్టెంబర్ 26 (సందేశం టైమ్స్):: ఆదివాసీ ప్రాంతమైన ములుగు జిల్లాలో పేదలు, మధ్యతరగతి ప్రజలకు జబ్బు చేస్తే మొదట ప్రభుత్వ దవాఖాన వైపే చూస్తారు. అక్కడ ఉచిత వైద్యం, మందులు, పెద్ద డాక్టర్లు, సకల సౌకర్యాలు ఉంటా యనే నమ్మకంతో వస్తుంటారు. కానీ అలాంటి ఆస్పత్రిలో సరిపడా వసతులు, మిషన్లు మరమ్మతుకు గురై టెస్టులు లేక ప్రైవేట్‌ను ఆశ్రయిస్తున్నారు. టాయిలెట్లు సరిగా లేక ముక్కు మూసుకుంటున్నారు. చిన్నపాటి వానకే హాస్పిటల్ భవనం కురుస్తుండడంతో పేషెంట్లు భయాందోళన చెందుతున్నారు.5%పెద్దాసుపత్రిగా పేరుగాంచిన ములు గు జిల్లా దవాఖానలో కనీస సౌకర్యా లు లేక పేషెంట్లు ఇబ్బందులు పడుతున్నారు. టీ డయాగ్నొస్టిక్ సెంటర్‌లో ఉన్న డెంగీ నిర్ధారణ పరీక్షల మిషన్ గత రెండు వారాలుగా పనిచేయక పోవడంతో రోగులు ప్రైవేటు ల్యాబ్‌లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. దీంతో ఆర్థికంగా వారు అవస్థలు పడుతున్నారు.నిత్యం రోగులతో కిటకిటలాడుతున్న పెద్దాసుపత్రిలో టా యిలెట్లు సరిగా లేకపోవడంతో రోగు లు ముక్కు మూసుకోవాల్సి వస్తున్నది. సూపరింటెండెంట్ ప ట్టించుకోకపోవడంతో సిబ్బంది శుభ్రం చేయడం లేద ని ఆరోపణలు వినవస్తున్నాయి. టా యిలెట్ల పక్కనే పరీక్షలు, ఆ పక్కనే గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తుండడంతో దుర్వాసనతో ఇబ్బందులు పడుతూ కాటన్ క్లాత్‌లు, మాస్క్‌లు ముక్కుకు కట్టుకుంటున్నారు.కురుస్తున్న హాస్పిటల్ భవనం

రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వానకు దవాఖాన భవనం కురుస్తున్నది. ఆపరేషన్ థియేటర్ సమీపంలో, ఫస్ట్ ఫ్లోర్ వద్ద మూడు, నాలుగు చోట్ల నీళ్లు కారుతున్నాయి. భవనం పైకప్పులో చీరికలు ఉన్న కారణంగా వర్షపు నీరు లోపలికి వస్తుంన్నది. దవాఖానలో టైల్స్ ఉన్న కారణంగా వచ్చే పోయే రోగులు వర్షపు నీరును గమనించకుండా అడుగు వేస్తే జారి కింద పడే ప్రమాదం ఉండడంతో సిబ్బంది బకెట్లు పెట్టారు.




# క్రీడావార్తలు




# భారత్, పాకిస్తాన్ మధ్య ఫైనల్ పోరు.. ఎప్పుడు, ఎక్కడ జరగుతుందంటే..

ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ రణరంగం సిద్ధమైంది. శతాబ్దాల శత్రుత్వం, ఉద్విగ్న ఆటతీరు, ఉత్కంఠభరిత క్షణాలతో కూడిన ఈ పోరులో భారత్, పాకిస్తాన్ జట్లు మునుపెన్నడూ లేనంత ఉత్సాహంతో తలపడనున్నాయి. ఈ రెండు జట్లు కూడా ఇప్పుడు టైటిల్ కోసం పోటీపడుతున్నాయి. ఈ టోర్నమెంట్‌లో మొదటిసారిగా ఈ రెండు దిగ్గజ జట్లు ఫైనల్లో ఆడటం క్రికెట్ ప్రపంచాన్ని ఉర్రూతలూగిస్తోంది. ఈ పోరు కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు ఊపిరి బిగబట్టి ఎదురుచూస్తున్నారు.

దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం

ఈ ఉత్కంఠభరిత మ్యాచ్ సెప్టెంబర్ 28, 2025న (ఆదివారం) దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో రాత్రి 8 గంటలకు మొదలవుతుంది. దుబాయ్ స్పోర్ట్స్ సిటీలో ఉన్న ఈ స్టేడియం 25,000 సీటింగ్ కెపాసిటీ కలిగి ఉంది. అవసరమైతే 30,000 వరకు విస్తరించవచ్చు. 2009లో ప్రారంభమైన ఈ మైదానం రింగ్ ఆఫ్ ఫైర్ లైటింగ్, గుండ్రని పైకప్పుతో ప్రసిద్ధి చెందింది. ఇక్కడ గతంలో టీ20 వరల్డ్ కప్, ఐపీఎల్, ఆసియా కప్, %ూూా% వంటి ప్రముఖ టోర్నమెంట్‌లు జరిగాయి.




హెడ్ టూ హెడ్

ఈ టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్ ఇప్పటికే రెండుసార్లు తలపడ్డాయి. సెప్టెంబర్ 14న గ్రూప్ స్టేజ్‌లో జరిగిన మ్యాచ్‌లో పాకిస్తాన్ సెట్ చేసిన 128 పరుగుల లక్ష్యాన్ని భారత్ 7 వికెట్ల తేడాతో, 25 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. సెప్టెంబర్ 21న సూపర్ ఫోర్ దశలో పాకిస్తాన్ 171/5 స్కోరు చేసినా, భారత్ 18.5 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అభిషేక్ శర్మ (39 బంతుల్లో 74), శుభ్‌మన్ గిల్ (28 బంతుల్లో 47) అద్భుతమైన ఆటతో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించారు. భారత జట్టులో కెప్టెన్: సూర్యకుమార్ యాదవ్, వైస్ కెప్టెన్: శుభ్‌మన్ గిల్, వికెట్ కీపర్లు: సంజు శాంసన్, జితేష్ శర్మ, ఆటగాళ్లు: అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, రింకూ సింగ్, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, హర్షిత్ రానా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా ఉన్నారు. పాకిస్తాన్ జట్టులో కెప్టెన్: సల్మాన్ అలీ ఆఘా, వికెట్ కీపర్లు: మొహమ్మద్ హారిస్, సాహిబ్‌జాదా ఫర్హాన్, ఆటగాళ్లు: అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, హారిస్ రవూఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, ఖుష్దిల్ షా, మొహమ్మద్ నవాజ్, మొహమ్మద్ వసీమ్ జూనియర్, సయీం అయూబ్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిదీ, సుఫ్యాన్ మొకీమ్ కలరు.

## మిడిలార్డర్‌లో జితేష్‌కు చాన్స్

దుబాయ్: ఆసియా కప్ ఫైనల్ బెర్త్‌ను ఇప్పటికే ఖరారు చేసుకొన్న భారత్.. సూపర్-4లో శుక్రవారం శ్రీలంకతో జరిగే ఆఖరి మ్యాచ్‌లో తలపడబోతోంది. భారత్‌కు ఈ మ్యాచ్ నామమాత్రమేగనుక కొన్ని ప్రయోగాలు చేసే అవకాశం ఉంది. వికెట్ కీపర్/బ్యాటర్ సంజూ శాంసన్ మిడిలార్డర్‌లో ఇమడలేక పోతుండడంతో.. ఆ స్థానంలో జితేష్ శర్మకు చాన్స్ దక్కొచ్చు. ఫినిషర్‌గానూ అతడిని పరీక్షించడానికి ఇదే చివరి చాన్స్ కూడా. కాగా, టీమిండియాను ఎక్కువ ఆందోళనకు గురిచేస్తున్న సమస్య ఫీల్డింగ్. టోర్నీలో మొత్తం 10 క్యాచ్‌లు చేజార్చగా.. ఒక్క బంగ్లాతో మ్యాచ్‌లోనే ఐదు క్యాచ్‌లు వదిలేశారు. ఫీల్డింగ్ కోచ్ దిలీప్ ఇటీవలే ప్రత్యేకంగా సాధన చేయించిన తర్వాత కూడా భారత ఫీల్డర్లలో మార్పు రాలేదు. కనీసం ఫైనల్‌నాటికైనా టీమిండియా ఫీల్డింగ్ మెరుగుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కెప్టెన్ సూర్యకుమార్ వైఫల్యం జట్టును




మరింత ఒత్తిడికి గురిచేస్తోంది. అభిషేక్ శర్మ అదరగొడుతున్నా.. గిల్ టీ20 తరహాలో బ్యాటింగ్ చేయలేకపోవడం విమర్శలకు దారితీస్తోంది. ఇక స్టార్ పేసర్ బుమ్రాకు విశ్రాంతినిచ్చే అవకాశం ఉంది. మరోవైపు రెండు వరుస ఓటములతో టోర్నీ నుంచి అవుటైన లంక.. ఈ మ్యాచ్‌లోనైగా గెలిచి పరువు దక్కించుకోవాలనుకొంటోంది. జట్లు (అంచనా): అభిషేక్, గిల్, సూర్యకుమార్, తిలక్ వర్మ, శాంసన్/జితేష (వికెట్ కీపర్), శివం దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, కుల్దీప్, వరుణ్ చక్రవర్తి, బుమ్రా/అర్ష్‌దీప్ సింగ్. శ్రీలంక: పథుం నిస్సంక, కుశాల్ మెండిస్ (వికెట్ కీపర్), కుశాల్ పెరీరా, అసలంక (కెప్టెన్), కమిందు మెండిస్, షనక, హసరంగ, కరుణ్‌రత్నే, చమీర, తీక్షణ.

## రాజకీయ వ్యాఖ్యలొద్దు



దుబాయ్ : పాకిస్థాన్‌తో ఆసియా కప్ గ్రూప్ దశ మ్యాచ్ అనంతరం చేసిన వ్యాఖ్యలతో టీమిం డియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చిక్కుల్లో పడే పరిస్థితి ఎదురైంది. ఈ వ్యాఖ్యలపై ఐసీసీకి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో బీసీసీఐ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, క్రికెట్ ఆపరేషన్స్ మేనేజర్‌తో కలిసి సూర్యకుమార్ విచారణకు హాజరయ్యాడు. రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలకు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా సూర్యకు రెఫరీ సూచించినట్టు తెలిసింది. అయితే ఆ వ్యాఖ్యలకుగాను సూర్యకుమార్‌కు విధించే శిక్షను రెఫరీ నిర్ధారించలేదు. కానీ..సూర్య వ్యాఖ్య లు లెవల్-1 తప్పిదంగా భావిస్తున్నారు. దాంతో అతడిని హెచ్చరించడమో లేదంటే మ్యాచ్ ఫీజులో 15 శాతం కోత విధించడమో చేస్తారని టోర్నమెంట్ వర్గాలు వెల్లడించాయి. సూర్య కుమార్ చేసిన వ్యాఖ్యలపై పాకిస్థాన్ జట్టు యాజమాన్యం తనకు రెండు నివేదికలు అంద జేసిందని మ్యాచ్ రెఫరీ రిచీ రిచర్డ్‌సన్ భారత జట్టు యాజమాన్యానికి ఈ-మెయిల్ పంపాడు. పాకిస్థాన్ చేసిన ఫిర్యాదులు, అందుకు సంబంధించిన ఆధారాలను పరిశీలిస్తే.. సూర్యకుమార్ వ్యాఖ్యలు క్రికెట్ ప్రతిష్ఠను భంగపరిచేలా ఉన్నట్టు తెలుస్తోందని రిచర్డ్‌సన్ పేర్కొన్నాడు. ఈనెల 14న పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో భారత్ ఘ న విజయం సాధించిన సంగతి తెలిసిందే. మ్యాచ్ తర్వాత సూర్య మాట్లాడుతూ.. 'పహల్గామ్ దాడి లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు అండగా నిలిచేందుకు ఇంతకంటే అద్భుతమైన సమయం ఉండదు. ఆ కుటుంబాలకు వేం సంఘీభావం ప్రకటిస్తున్నాం. అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించిన మా భద్రతా బలగాలకు ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాం' అని అతడు చెప్పాడు. అంతేకాదు..బీసీసీఐ, తమ ప్రభుత్వ సూచన మేరకు మ్యాచ్ తర్వాత ప్రత్యర్థి జట్టు క్రికెటర్లతో కరచాలనం చేయలేదని కూడా సూర్యకుమార్ తెలిపాడు. పాక్ ఆటగాళ్లు హారిస్ రౌఫ్, సాహిబ్‌జాదా ఫర్హాన్‌పై ఐసీసీకి బీసీసీఐ ఫిర్యాదు చేసింది. ఈనెల 21న భారత్‌తో మ్యాచ్ సందర్భంగా వారు ప్రవర్తించిన తీరు రెచ్చగొట్టేవిధంగా ఉందని ఆ ఫిర్యాదులో పేర్కొంది. తమపై భారత్ సైనిక చర్య విఫలమైందన్న కోణంలో..విమానం కూలిపోతున్న తీరుగా పాక్ పేసర్ రౌఫ్ సైగలు చేశాడు. అలాగే భారత ఓపెనర్లు అభిషేక్, గిల్‌ను రౌఫ్ దూషిం చాడు. ఇక..అదే మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ సంబరాన్ని ఓపెనర్ ఫర్హాన్ 'గన్ ఫైరింగ్' తరహాలో చేసుకున్నాడు. బీసీసీఐ చేసిన ఫిర్యాదుపై పాకిస్థాన్ ఆటగాళ్లు రౌఫ్, ఫర్హాన్‌లను రెఫరీ రిచీ రిచర్డ్‌సన్ శుక్రవారం విచారించనున్నాడు. బంగ్లాదేశ్‌తో పాకిస్థాన్ మ్యాచ్ ఆడుతున్న నేపథ్యంలో గురువారం వారిని విచారించలేదు.

## పాకిస్తాన్‌తోనే భారత్ ఫైనల్

దుబాయ్: ఆసియాకప్ చరిత్రలో మొట్టమొదటి సారిగా భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్‌కు రంగం సిద్ధం కానుంది.

గురువారం సూపర్-4లో బంగ్లాదేశ్‌తో జరిగిన లో స్కోరింగ్ థ్రిల్లర్‌లో పాక్ బౌలర్లు విశేషంగా రాణించారు. దీంతో 11 రన్స్ తేడాతో నెగ్గిన దాయాది, ఈనెల 28న భారత్‌తో టైటిల్ ఫైట్‌లో తలపడనుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాక్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 135 పరుగులు చేసింది. మహ్మద్ హారిస్ (31) మహ్మద్ నవాజ్ (25), షహీన్ అఫ్రీది (19) రాణించారు. టస్కిన్‌కు మూడు.. రిషాద్, మెహెదీ హసన్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత స్వల్ప ఛేదనలో బంగ్లా బ్యాటర్లు




పూర్తిగా తేలిపోయారు. దీంతో 20 ఓవర్లలో 9 వికెట్లకు 124 పరుగులే చేసి ఓడింది. షమీమ్ (30) ఒంటరి పోరాటం చేశాడు. పవర్‌ప్లేలోనే 36/3 స్కోరుతో జట్టు ఓటమి దిశగా పయనించింది. అలాగే వరుస విరామాల్లో పాక్ బౌలర్లు వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచారు. దీంతో స్వల్ప లక్ష్యమే అయినా బంగ్లా గట్టెక్కలేకపోయింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ షహీన్, రౌఫ్‌లకు మూడేసి, సయీమ్‌కు 2 వికెట్లు దక్కాయి.

చివర్లో కోలుకుంది..

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన పాక్‌ను బంగ్లా బౌలర్లు ఏమాత్రం కుదురుకోనీయలేదు. తొలి ఓవర్ నుంచే వికెట్ల పతనం సాగింది. అయితే చివర్లో హారిస్, నవాజ్‌ల ఆటతో కాస్త పరువు నిలుపుకొంది. మొదటి పది ఓవర్లలో పాక్ 46/4 స్కోరుతో తీవ్ర ఇబ్బందుల్లో పడింది. ఈ దశలో వంద రన్స్ కూడా కష్టమే అనిపించింది. కానీ మహ్మద్ హారిస్, నవాజ్‌ల హిట్టింగ్‌తో పరుగులు వేగంగా వచ్చాయి. ఆఖరి ఐదు ఓవర్లలో 52 పరుగులు చేసిన పాక్ పోరాడగలిగే స్కోరందుకుంది.

## పడిక్కళ్‌కు చోటు వైస్ కెప్టెన్‌గా జడేజా

న్యూఢిల్లీ: వెస్టిండీసతో జరిగే రెండు టెస్టుల సిరీస్ కోసం భారత క్రికెట్ జట్టును గురువారం ప్రకటించారు. 15 మందితో కూడిన బృందానికి శుభ్‌మన్ గిల్ నేతృత్వం వహిస్తుండగా, వైస్ కెప్టెన్‌గా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాను నియమించారు. ఇంగ్లండ్ పర్యటనలో డిప్యూటీగా వ్యవహరించిన రిషభ్ పంత్ గాయం నుంచి ఇంకా కోలుకోలేదు. ప్రస్తుతం ఆసియాకప్ కోసం దుబాయ్‌లో ఉన్న కెప్టెన్ గిల్, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, కోచ్ గంభీర్ సమావేశమై జట్టును ప్రకటించారు. అక్టోబరు 2 నుంచి అహ్మదాబాద్‌లో తొలి టెస్టు జరుగనుంది. మరోవైపు దులీప్ ట్రోఫీ, భారత్ 'ఎ' జట్ల తరఫున విశేషంగా రాణించిన దేవ్‌దత్ పడిక్కళ్‌కు మరోసారి పిలుపందింది. గతేడాది అతను రెండు టెస్టులాడాడు. అలాగే గాయం నుంచి కోలుకున్న ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డిని సెలెక్టర్లు ఎంపిక చేశారు. పంత్ గాయంతో దూరం కావడంతో ధ్రువ్ జురెల్ ప్రధాన కీపర్‌గా ఉండనుండగా, అతడికి బ్యాకప‌గా ఎన్.జగదీశన్‌ను తీసుకున్నారు. అయితే ఇంగ్లండ్‌తో సిరీస్ ఆడిన కరుణ్ నాయర్, పేసర్ శార్దూల్ ఠాకూర్‌కు మాత్రం జట్టులో చోటు దక్కలేదు. కరుణ్ నుంచి తాము ఎక్కువగా ఆశించినప్పటికీ అతను నిరాశపర్చినట్టు చీఫ్ సెలెక్టర్ అగార్కర్




అభిప్రాయపడ్డాడు. అటు తనపై వేటుకు కారణమేంటో సెలెక్టర్లనే అడగాలని కరుణ్ తేల్చాడు. రిజర్వ్ ఓపెనర్‌గా ఉన్న అభిమన్యు ఈశ్వరన్, పేసర్ ఆకాశ్ దీప్‌లను ఇరానీ కప్‌లో రెస్టాఫ్ ఇండియాకు ఎంపిక చేశారు. మరో పేసర్ అర్ష్‌దీప్ సింగ్‌ను కూడా పరిగణనలోకి తీసుకోలేదు. పని ఒత్తిడి కారణంగా స్టార్ పేసర్ బుమ్రాకు విశ్రాంతినిస్తారనే కామెంట్స్ వినిపించినా అతడిని కూడా ఆడించబోతున్నారు. స్పిన్ విభాగంలో అక్షర్, జడేజా, కుల్దీప్, సుందర్ ఉన్నారు. భారత టెస్టు జట్టు: గిల్ (కెప్టెన్), రవీంద్ర జడేజా, జైస్వాల్, రాహుల్, సాయి సుదర్శన్, పడిక్కళ్, జురెల్, జగదీశన్, నితీశ్ కుమార్, వాషింగ్టన్ సుందర్, అక్షర్, కుల్దీప్ యాదవ్, బుమ్రా, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ.

# బిజినెస్



## ట్రంప్ ప్రకటనతో స్టాక్ మార్కెట్లకు షాక్.. కుప్పకూలిన సూచీలు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా చేసిన ప్రకటనలతో ప్రపంచ మార్కెట్లలో కలకలం రేగింది. ఇదే సమయంలో భారత్ స్టాక్ మార్కెట్లు కూడా దీని వల్ల తీవ్ర ప్రభావానికి లోనయ్యాయి అమెరికాలోకి వచ్చే ప్రతి బ్రాండెడ్, పేటెంట్ ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులపై 100% టారిఫ్ విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ విధానం అక్టోబర్ 1, 2025 నుంచి అమల్లోకి రానుంది. అదేవిధంగా భారీ ట్రక్కులపై 25 శాతం, కిచెన్ క్యాబినెట్లపై 50 శాతం దిగుమతి సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటనల తర్వాత భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం ఉదయం నుంచి నెగిటివ్ ట్రెండ్‌లోకి వెళ్లాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 381 పాయింట్లు (0.47%) పతనమై 80,777 స్థాయిలో ట్రేడవుతుండగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 108 పాయింట్లు (0.43%) తగ్గి 24,872 పరిధిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 332 పాయింట్లు తగ్గగా, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 450 పాయింట్లు పడిపోయింది. దీంతో మదుపర్లు కొన్ని నిమిషాల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలు నష్టపోయారు. ఇదే సమయంలో నాట్కో ఫార్మా స్టాక్స్ 4% వరకు నష్టపోయింది. లారస్ ల్యాబ్స్, బయోకాన్, సన్ ఫార్మా, జైడస్ లైఫ్‌సైయెన్సెస్ వంటి ఫార్మా కంపెనీల స్టాక్స్ కూడా 2 నుంచి 4% వరకు పడిపోయాయి. ట్రంప్ ప్రకటన నేపథ్యంలో మొత్తం 2% పతనమైంది. ఇది చిన్న కంపెనీలకు పెద్ద ఎదురుదెబ్బ అని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో బీఎస్ఈ



స్మాల్ క్యాప్ సూచీ 2% వరకు పడిపోయింది. 2025లో ఇప్పటి వరకు చిన్న కంపెనీల ఇండెక్స్ 5% నష్టపోయింది. దీంతో పోల్చితే మిడ్‌క్యాప్ 3% తగ్గగా, సెన్సెక్స్ మాత్రం 3% లాభాల్లో ఉంది. అంటే పెద్ద కంపెనీలు ఇంకా స్థిరంగా ఉన్నాయని చెప్పవచ్చు.

## రూ.485కే 72 రోజుల ప్లాన్.. అన్‌లిమిటెడ్ కాలింగ్, 2 జీబీ డేటా సహా




దేశవ్యాప్తంగా టెలికాం వినియోగదారులను ఆకర్షించేందుకు భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ కొత్త ఆఫర్‌తో ముందుకొచ్చింది. ఎక్కువ డేటా, కాలింగ్ ప్రయోజనాలతో ఖర్చు పెరుగుతుందని అనుకునే వారికి మంచి ఛాన్స్ వచ్చింది. కేవలం రూ.485కే 72 రోజుల పాటు అన్‌లిమిటెడ్ ప్రయోజనాలను పొందవచ్చు. %తక్కువ ధరల్లో ఎక్కువ సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ ప్లాన్ ప్రకటించారు. ఈ ప్లాన్ విషయంలో %దీూచీూ% ప్రైవేట్ టెలికాం కంపెనీలకు గట్టి పోటీ ఇస్తుందని చెప్పవచ్చు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో మంచి నెట్‌వర్క్ కలిగిన %దీూచీూ%, ఈ ప్లాన్ ద్వారా మరింత మంది వినియోగదారులను పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది.

అనేక ప్రయోజనాలు

ఈ 4%+% సేవల ప్రారంభానికి ముందే, బీఎస్ఎన్ఎల్ 72 రోజుల ప్లాన్‌ను పరిచయం చేసింది. ఈ ప్లాన్ వినియోగదారులకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అన్‌లిమిటెడ్ కాలింగ్: భారతదేశంలో ఏ నెట్‌వర్క్‌కైనా ఉచిత అపరిమిత కాల్స్ చేసుకోవచ్చు ఫ్రీ రోమింగ్: దేశవ్యాప్తంగా ఎక్కడైనా ఉచిత రోమింగ్ సౌకర్యం 2%+దీ% డైలీ డేటా: రోజుకు 2%+దీ% హై స్పీడ్ డేటా, మొత్తం 72 రోజులకు 144%+దీ 100రోజూ: ప్రతి రోజు 100 ఉచిత %ూమీూ%లు లభిస్తాయి

డిస్కౌంట్ కూడా..

సెప్టెంబర్ 27 నుంచి దేశవ్యాప్తంగా అన్ని టెలికాం సర్కిల్‌లలో 4%+% సేవలను ప్రారంభించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ తన అధికారిక %శ% హ్యాండిల్ ద్వారా ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఒక సంవత్సరం పాటు 1,00,000 కొత్త 4%+/5+% టవర్‌లను స్థాపించిన ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ 4%+% సేవలు వినియోగదారులకు వేగవంతమైన ఇంటర్నెట్ కనెక్టివిటీని అందించడంతో పాటు కాల్ డిస్‌కనెక్షన్ సమస్యలను గణనీయంగా తగ్గించనున్నాయి. ఈ ప్లాన్‌లో బీఎస్ఎన్ఎల్ సేవ కూడా ఉచితంగా అందుబాటులో ఉంది. ఈ సేవలో 300కి పైగా లైవ్ టీవీ ఛానెల్‌లు, %ఋ% యాప్‌లు అందుబాటులో ఉన్నాయి. ఈ ప్లాన్ అక్టోబర్ 15 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని బీఎస్ఎన్ఎల్ ప్రకటించింది. దీంతోపాటు బీఎస్ఎన్ఎల్ సెల్ఫ్‌కేర్ యాప్ లేదా వెబ్‌సైట్ ద్వారా రీచార్జ్ చేసే వినియోగదారులకు 2% క్యాష్‌బ్యాక్ లభిస్తుంది.

## హెచ్ 1బీ వీసాల ఫీజులపై బేఫికర్

న్యూఢిల్లీ: హెచ్-1బీ వీసాల ఫీజును డొనాల్డ్ ట్రంప్ సర్కారు లక్ష డాలర్లకు పెంచిన ప్రభావం, భారత ఐటీ కంపెనీలపై పెద్దగా ఉండదని దేశీయ పరపతి రేటింగ్ సంస్థ క్రిసిల్' వెల్లడించింది. భారత ఐటీ సర్వీస్ కంపెనీలు ట్రంప్ పెంచిన వీసా ఫీజులో 30 నుంచి 70 శాతం భారాన్ని అమెరికా క్లయింట్లకే బదిలీ చేసే అవకాశం ఉన్నందున, వాటి నిర్వహణ లాభాలపైనా ఈ పెంపు ప్రభావం పెద్దగా ఉండదని స్పష్టం చేసింది. ఈ కంపెనీల నిర్వహణ లాభాలు గత ఏడాదితో పోలిస్తే, వచ్చే ఆర్థిక సంవత్సరం మహా అయితే 10-20 బేసిస్ పాయింట్లు (100 బేసిస్ పాయింట్లు ఒక శాతానికి సమానం) తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది. అమెరికా ప్రభుత్వం నిన్న మొన్నటి వరకు ఒక్కో హెచ్-1బీ వీసాపై 2,000 డాలర్ల నుంచి 5,000 డాలర్లు ఫీజుగా వసూలు చేసింది. ఈ నెల 21 నుంచి ఈ మొత్తాన్ని లక్ష డాలర్లకు పెంచిన సంగతి తెలిసిందే. దీంతో ఐటీ పరిశ్రమ వర్గాల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో క్రిసిల్ ఈ నివేదిక విడుదల చేయడం విశేషం. నివేదిక ప్రధానాంశాలు..

గత ఆర్థిక సంవత్సరం భారత ఐటీ కంపెనీల విదేశీ ఆదాయంలో అమెరికా వాటా 53 శాతం వీసాల




ఫీజు పెంచినా ఈ ఆదాయానికి పెద్దగా ఢోకా ఉండకపోవచ్చు ప్రస్తుతం అమెరికాలోని భారత ఐటీ కంపెనీల ఉద్యోగుల జీతభత్యాల్లో హెచ్-1బీ వీసాల ఫీజు భారం శాతం 0.02-0.05 శాతం మాత్రమే హెచ్-1బీ వీసాల ఉద్యోగులు 35 శాతం వద్ద స్థిరంగా ఉన్నా, వచ్చే ఆర్థిక సంవత్సరం జీతాల ఖర్చులో వీసాల ఫీజు భారం ఒక శాతం మించుతుంది హెచ్-1బీ వీసాల ఉద్యోగులు 35 శాతాని కంటే తగ్గితే, ఫీజుల భారం 0.3-0.6 శాతం వరకు ఉండే అవకాశం హెచ్-1బీ ఉద్యోగులను క్రమంగా తగ్గించుకుంటున్న భారత ఐటీ కంపెనీలు 2017-25 మధ్య ఏటా సగటున 9 శాతం చొప్పున తగ్గిన హెచ్-1బీ ఉద్యోగులు హెచ్-1బీ వీసాల తిరస్కరణ రేటు పెరగడంతో నియర్‌షోర్ కేంద్రాలు, స్థానికుల నియామకంపై దృష్టి పెట్టిన భారత ఐటీ కంపెనీలు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచే ఐటీ కంపెనీలపై ఫీజుల పెంపు ప్రభావం

## గుడ్ న్యూస్..మళ్లీ తగ్గిన బంగారం, కానీ వెండి రేట్లు మాత్రం..




దేశంలో పసిడి ప్రియులకు ఊరట కలిగించే వార్త వచ్చేసింది. ఇటీవల లక్షా 19 వేల స్థాయికి వెళ్లిన పసిడి ధరలు క్రమంగా తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో నేడు ఉదయం 6 గంటల సమయంలో, గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.930 తగ్గి రూ.1,14,430కి చేరింది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,04,890గా ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్, విజయవాడలో కిలో వెండి ధర నిన్నటి మాదిరిగానే రూ.1,49,900 వద్ద స్థిరంగా ఉంది. ఢిల్లీలో కేజీ వెండి రేటు రూ.1,39,900గా కలదు.

## వెండీ కొండెక్కె ఆల్‌టైం రికార్డు స్థాయికి కేజీ సిల్వర్ ధర..




న్యూఢిల్లీ: బంగారంతో పాటు వెండి కూడా కొండెక్కుతోంది. సామాన్యులకు అందనంత పైకి ఎగబాకుతోంది. ఢిల్లీ మార్కెట్లో కిలో వెండి ధర గురువారం రూ.1,000 పెరిగి సరికొత్త జీవితకాల గరిష్ఠ స్థాయి రూ.1.40 లక్షలకు చేరింది. హైదరాబాద్ మార్కెట్లో ఇప్పటికే రూ.1.50 లక్షలకు పెరిగింది. ఫ్యూచర్స్ మార్కెట్లోనూ కొత్త రికార్డును సృష్టించింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో డిసెంబరు డెలివరీ కాంట్రాక్టు ధర రూ.3,528 (2.63 శాతం) పెరిగి రూ.1,37,530కి చేరగా.. 2026 మార్చి కాంట్రాక్టు రేటు రూ.3,431 (2.53 శాతం) పెరుగుదలతో రూ.1,38,847కు ఎగబాకింది. అంతర్జాతీయంగా దీని ధరలు పెరగడమే ఇందుకు కారణం. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ సిల్వర్ రేటు ఒక దశలో 45 డాలర్ల పైకి చేరి కొత్త ఆల్‌టైం రికార్డు స్థాయిని నమోదు చేసింది.

ఈ ఏడాదిలో 56 శాతం అప్

గత ఏడాది చివరి నాటికి ఢిల్లీ మార్కెట్లో రూ.89,700 స్థాయిలో ఉన్న కిలో వెండి ధర.. ఈ ఏడాదిలో ఇప్పటికే రూ.50,300 (56 శాతం) పెరిగింది. ఒక ఏడాదిలో వెండి ధరలు 50 శాతానికి పైగా పెరగడం ఇదే తొలిసారి. గడిచిన పదేళ్లలో వెండికిదే అత్యధిక వార్షిక పెరుగుదల కూడా.

## మార్కెట్ మదుపరుల్లో 25 శాతం మహిళలే

న్యూఢిల్లీ: దేశంలో అతిపెద్ద ఈక్విటీ ట్రేడింగ్ వేదికైన నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజీ (ఎన్ఎసఈ) ఇన్వెస్టర్లు ఈ నెల 23 నాటికి 12 కోట్లు దాటారు. గత 8 నెలల్లో ఇన్వెస్టర్ల సంఖ్య మరో కోటి (11 కోట్ల నుంచి 12 కోట్లకు) పెరిగిందని ఎన్ఎసఈ గురువారం వెల్లడించింది. మొత్తం ఇన్వెస్టర్లలో 25 శాతం (ప్రతి నలుగురిలో ఒకరు) మహిళలేనని తెలిపింది. ఈ ఏడాది జనవరిలో ఎన్ఎసఈ వినూత్న ఇన్వెస్టర్ల సంఖ్య 11 కోట్లు దాటింది. ఎక్స్ఛేంజీ కార్యకలాపాలు ప్రారంభించిన 14 ఏళ్లకు తొలి కోటి ఇన్వెస్టర్ల మైలురాయిని చేరుకుంది. ఆ తర్వాత ఏడేళ్లకు రెండు కోట్లకు చేరింది. ఆపై 3.5 ఏళ్లలో మూడు కోట్లు




దాటింది. ఆ తర్వాత ఏడాదికి పైగా కాలంలో (2021 మార్చి నాటికి) 4 కోట్లకు ఎగబాకింది. అంటే, 4 కోట్ల ఇన్వెస్టర్లను సాధించేందుకు ఎక్స్ఛేంజీకి పాతికేళ్లకు పైగా సమయం పట్టింది. ఆ తర్వాత ప్రతి 6-7 నెలలకు ఇన్వెస్టర్లు కోటి మేర పెరుగుతూ వచ్చారు.

## రూ 11 లక్షల కోట్లు



న్యూఢిల్లీ: జీఎసటీ రేట్లు తగ్గడంతో వినియోగదారుల్లో కొనుగోళ్ల ఉత్సా హం వెల్లివిరిసింది. ఆర్‌బీఐ తాజా గణాంకాలే ఇందుకు నిదర్శనం. జీఎస్‌టీ రేట్లు తగ్గిన తొలి రోజున (ఈ నెల 22న) దేశంలో డిజిటల్ చెల్లింపులు ఏకంగా రూ.11 లక్షల కోట్లకు పెరిగాయి. అంతక్రితం రోజు (ఈనెల 21)న నమోదైన రూ.1.1 లక్షల కోట్ల డిజిటల్ పేమెంట్స్‌తో పోలిస్తే దాదాపు 10 రెట్లు అధికమయ్యాయి. 25% పెరిగిన ఈ-కామర్స్ విక్రయాలు: మార్కెట్ రీసెర్చ్ సంస్థ రెడ్‌సీర్ ప్రకారం.. జీఎసటీ తగ్గిన తొలి రెండు రోజుల్లో ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా విక్రయాలు 23-25 శాతం మేర పెరిగాయి. ఈ-కామర్స్ లావాదేవీల్లో క్రెడిట్ కార్డు ద్వారా చెల్లింపులు దాదాపు 6 రెట్లు పెరిగి రూ.10,411 కోట్లకు, డెబిట్ కార్డు ద్వారా పేమెంట్స్ 4 రెట్లు పెరిగి రూ.814 కోట్లకు చేరాయి.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006